


# శ్రీచక్ర

https://www.sreechakranews.com

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 169 | కర్నూలు | బుధవారం జూలై 16 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







న్యూఢిల్లీ,జులై 15(శ్రీచక్ర) అంతర్జాతీయఅంతరిక్ష కేంద్రంనుంచి సురక్షితంగా భూమిపైకి చేరుకున్నశుభాంశుశుక్లా బృందానికి ప్రధానిమోదీ స్వాగతంపలికారు. అంతర్జా తీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామి శుక్లా అని ఆయన పేర్కొన్నారు. కోట్లాది మందికి ఆయన అంకిత భావం, ధైర్యం, స్ఫూర్తి ప్రేరణ అందిస్తుందన్నారు. గగన్‌యాన్‌కు ఈ యాత్ర మరో మైలురాయి అవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా ప్రధాని వెూదీ స్పందించారు.గత నెల జూన్ 25వ తేదీన ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ యుజాన్‌స్కీ విష్నేవ్‌స్కీ,టైబోర్ కపుతో కలిసి శుభాంశు శుక్లా.. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా స్పేస్ ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనమయ్యారు. అమెరికాలోని ఫ్లోరిడాలో నాసా కెన్నడీ స్పేస్ సెంటర్‌లోని లాంచ్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.ఇక గతంలో శుభాంశు శుక్లా చేయవలసిన ఈ అంతరిక్ష యాత్ర పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ అంత రిక్ష కేంద్రానికి బయలుదేరి వెళ్లింది. దాదాపు 18 రోజుల అనంతరం కాలిఫోర్నియాలో శాన్‌డియాగో తీరంలో డ్రాగన్ అంతరిక్ష నౌక గ్రేస్‌లో మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటలకు శుభాంశు శుక్లా బృందం సురక్షితంగా దిగింది.

## దేశానికి గేమ్ ఛేంజర్‌గా పివి ఆర్థిక సంస్కరణలు

**దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు భారత్ గతిని మార్చాయి**
**బహుభాషా వేత్తయే కాకుండా గొప్పరాజనీతిజ్ఞుడు**
**పివి కృషితోనే దేశంలో ఐటి విప్లవం సాధ్యమయ్యింది**
**పివి ఆర్థిక విధానాలపై చంద్రబాబు ప్రశంసలు**



న్యూఢిల్లీ,జూలై15(శ్రీచక్ర) : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ- ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత ముద్ద బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ, ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్ధాంతం చేస్తున్నాం అని విమర్శించారు. ఎంతో సంయమనం, ఆలోచనపరమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు- 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు- పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు చంద్రబాబు.. సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలి. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు.. 1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు.. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది.. 2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు- 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు- 10కి మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.




విజయవాడ:జులై 16.((శ్రీచక్ర) ఏపీలో ఓ ప్రచారం వైరల్ అవుతోంది.రాష్ట్ర ఇంచార్జి ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఉండబోతున్నారనే వార్త హల్ చల్ చేస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగు రోజులు పాటు సింగపూర్‌లో పర్యటించబోతున్నారు.ఈ నేపథ్యంలో ఇంచార్జి సీఎంగా పవన్‌కు బాధ్యతలు అప్పగించనున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ నెల 26 నుంచి 30 వరకూ చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు.సీఎం చంద్రబాబుతో మంత్రులు నారా లోకేశ్,నారాయణ,టీజీ భరత్ సింగపూర్ వెళ్లనున్నారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తారని పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ జరుగుతోంది

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

**పలు సూచనలు చేస్తూ టిడిపి వినతిపత్రం**
**ఢిల్లీలో ఇసిని కలిసిన పార్టీ నేతలు**



న్యూఢిల్లీ,జూలై15(శ్రీచక్ర) : సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ పక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్‌ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది. ఓటర్ల జాబితాపై సంప్రదింపులు, పర్యవేక్షణకు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలనికూడా నేతలు సూచించారు.

## ఆర్మీపై వ్యాఖ్యల కేసులో రాహుల్‌గాంధీకి బెయిల్

లక్నో:(శ్రీచక్ర) ఇండియన్ ఆర్మీపై పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారన్న కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆయనకు ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు మంగళవారంనాడు బెయిలు మంజూరు చేసింది. రూ.20,000 వ్యక్తిగత పూచీకత్తు, రెండు ష్యూరిటీలు సమర్పించాలని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ అలోక్ వర్మ ఆదేశించారు. తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేశారు.రాహుల్ మంగళవారంనాడు కోర్టు ముందు హాజరుకాగా, గతంలో ఐదు పర్యాయాలు ఆయన విచారణకు గైర్హాజరయ్యారు. 2020లో భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణల సమయంలో భారత సైనికుల మనోభావాలను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారంటూ బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాత్సవ ఈ పిటిషన్ వేశారు. భారత్ జోడో యాత్ర సమయంలో సరిహద్దుల్లోని పరిస్థితిని రాహుల్ ప్రస్తావిస్తూ, అరుణాచల్ ప్రదేశ్‌ల మీడియా ఎలాంటి ప్రశ్న లు వేయడం లేదని అన్న ట్టు పిటిషనర్ పేర్కొన్నారు.



## ఆస్తుల వివాదంలో జగన్ వర్సెస్ విజయమ్మ..




హైదరాబాద్, జులై 15(శ్రీచక్ర) : ఆస్తుల వివాదంపై జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిటిషన్లపై మంగళవారం విచారణ పూర్తయింది. ఆస్తుల వ్యవహారంలో వైఎస్ జగన్, ఆయన సోదరి వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మల మధ్య వివాదం నెలకొంది. దీంతో ఆస్తుల వివాదంపై ఎన్‌సీఎల్‌టీని వైఎస్ జగన్ ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ఎన్‌సీఎల్‌టీ.. తన తీర్పును రిజర్వు చేసింది. సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ వాటాల వ్యవహారంలో వైఎస్ జగన్ వేసిన పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ సాగింది. అనంతరం ఈ కేసులో తీర్పును ఎన్‌సీఎల్‌టి రిజర్వు చేసింది.సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తల్లి విజయమ్మకు వాటా అప్పగించారు. తిరిగి ఆ వాటను తమకు అప్పగించాలంటూ వైఎస్ జగన్.. తన పిటిషన్‌లో కోరారు. అందుకు సంబంధించి వాదనలు సైతం వినిపించారు. అలాగే సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ న్యాయవాది, వైఎస్ జగన్ తరఫు న్యాయవాది, వైఎస్ షర్మిల తరఫు న్యాయవాది తమ తమ వాదనలు వినిపించారు. అయితే చట్టప్రకారం వాటాలు బదలాయించిన తర్వాత.. తిరిగి మళ్లీ ఆ వాటను తనకు అప్పగించాలంటే.,. ఇరు వైపులా అంగీకారం ఉండాల్సిన పరిస్థితి ఉంటుందని ఎన్‌సీఎల్‌టీ దృష్టికి న్యాయవాదులు తీసుకు వెళ్లారు. ఈ సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వాటాలను తల్లికి వైఎస్ జగన్ ఇచ్చిన అనంతరం వాటిని తిరిగి అడిగే హక్కు లేదంటూ ఆ సంస్థ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు.ఒక్కసారి వాటాలను అప్పగించాక.. కంపెనీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు అటు వైఎస్ జగన్‌కు కానీ.. ఇటు వైఎస్ భారతీకి కానీ ఎలాంటి హక్కులు లేవని సరస్వతి సంస్థ న్యాయవాది కోర్టులో వాదించారు. మరోవైపు గిఫ్ట్ ఇచ్చాక ఏకపక్షంగా అవగాహన ఒప్పందం రద్దు కుదరదంటూ వాదనలు సైతం ఈ సందర్భంగా నడిచాయి. ఇంకోవైపు విజయమ్మ తరఫు న్యాయవాది సైతం తన వాదనలు బలంగా వినిపించారు. ఎన్‌సీఎల్‌టీ సెక్షన్ 59 కింద పిటిషన్ వేసి వివాదం చేయడంలో వైఎస్ జగన్‌ది కుటిల పన్నాగమంటూ స్పష్టం చేశారు.వైఎస్ జగన్, వైఎస్ భారతీలు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు.. తమ తమ పదవులకు రాజీనామా చేసిన తర్వాత.. కంపెనీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోరా దంటూ ఎన్‌సీఎల్‌టీ ముందు న్యాయ వాదులు తమ వాదనలు వినిపించా రు.

# సంపాదకీయం

## భారత్‌కు బిగ్ బూస్ట్,

భారత్ అంటేనే పుష్కలమైన సహజ వనరులకు కేరాఫ్ అడ్రస్. ఆంగ్లేయులు మన వనరులను కొల్లగొట్టినా.. కోట్లాది మంది భారతీయులకు ఈ పుణ్యభూమి తన సంపదను పంచుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలకు, ఖనిజ వనరులకు విపరీతమైన డిమాండ్ నెలకొన్న వేళ.. భారత్‌కు బూస్ట్‌నిచ్చే వార్తను శాస్త్రవేత్తలు అందించారు. ఈశాన్య రాష్ట్రాల్లో అరుదైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని తెలిపారు. వాటిని వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఆ ఖనిజ సంపదను వెలికితీస్తే, దేశ అవసరాలకు సరిపోయేంత ఉంచుకుని, మిగిలినవి విదేశాలకు ఎగుమతి చేసుకోవడం ద్వారా.. ఆదాయం పొందే, అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఆత్మనిర్భర్ భారత్ కింద.. దేశానికి కావాల్సిన వస్తువులు, ఉత్పత్తులను మనమే తయారుచేసుకునే ప్రక్రియకు ఇది మరింత ఊతమిస్తుంది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్ లాంటి దేశాలకు.. ఏ వస్తువైనా భారీగానే డిమాండ్ ఉంటుంది. మన లాంటి దేశాలు.. ఇతర దేశాల నుంచి ఎన్ని వస్తువులను దిగుమతి చేసుకున్నా.. ఇంకా అవసరం పడుతూనే ఉంటాయి. దేశ జనాభా అవసరాలు తీరాలంటే దిగుమతులూ భారీగా ఉండాల్సిందే. ఇలాంటి తరుణంలో ఈశాన్య ప్రాంతం వ్యూహాత్మక, కీలకమైన ఖనిజ వనరులకు ఒక కొత్త కేంద్రంగా ఉద్భవించిందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) వెల్లడించింది. క్లీన్ ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రక్షణ తయారీ రంగాలకు అత్యవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (భూమిలోని అరుదైన మూలకాలు), గ్రాఫైట్, వెనాడియం, లిథియం, కోబాల్ట్ లాంటి ఖనిజాలు ఈశాన్య ప్రాంతంలో సమృద్ధిగా ఉన్నాయని.. జీఎస్ఐ నిర్వహించిన అధ్యయనాలు, అన్వేషణలు చెబుతున్నాయి.ప్రపంచంలోనే రేర్ ఎర్త్ మాగ్నెట్స్ (భూమిలోని అరుదైన మూలకాల)కు ప్రధాన ఎగుమతిదారుగా ప్రస్తుతం చైనా ఉంది. భూమిలోని అరుదైన మూలకాలు, తయారైన మూలకాల ఎగుమతులపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా ఆంక్షలు విధించింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి ఈ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ అత్యంత కీలకం. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 540 టన్నుల మాగ్నెట్ దిగుమతి చేసుకోగా.. అందులో 80 శాతానికి పైగా చైనా నుంచి దిగుమతి చేసుకుంది. యూరోపియన్ క్లీన్ ఎనర్జీ రంగం కూడా తన రేర్ ఎర్త్ మాగ్నెట్స్ అవసరాల్లో దాదాపు 98 శాతం చైనా నుంచి దిగుమతి చేసుకుంటుంది. చైనా విధించిన ఆంక్షలతో పశ్చిమ దేశాలతో పాటు భారత్‌లోనూ తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై స్పందించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్.. భారత్ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, ఇతర సప్లై చైన్ వెతికేందుకు ఒక మేల్కొలుపు లాంటిదని గత నెలలో కీలక వ్యాఖ్యలు చేశారు.దేశీయంగా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో.. చైనా ఆంక్షలు.. మన దేశంలోనే వనరులను వెలికితీసే ప్రక్రియ ఆవశ్యకతను మరోసారి గుర్తు చేశాయి. అలాంటి వనరుల కోసం భారత్‌లో డిమాండ్ పెరుగుతున్న సమయంలో ఈశాన్య ప్రాంతంలో ఉన్న అరుదైన ఖనిజ సంపదకు సంబంధించి.. జీఎస్ఐ 57 పేజీల నివేదికలో వెల్లడించడం గమనార్హం. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ నిధులతో ఈశాన్య ప్రాంతంలో ప్రస్తుతం అనేక ప్రాజెక్టులు జరుగుతున్నాయి.భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలపైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలు.. 2.62 లక్షల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ఇది దేశం మొత్తం భౌగోళిక ప్రాంతంలో 8 శాతం. ఈశాన్య ప్రాంతం ప్రత్యేకమైన భూగర్భ నిర్మాణాన్ని కలిగి ఉండి.. ఒఫియోలైట్ బెల్టులు, ఆల్కలైన్–అల్ట్రామాఫిక్ కాంప్లెక్స్‌లు, గ్రాఫైట్–బేరింగ్ స్కిస్టులతో కూడినవని.. అనేక ముఖ్యమైన ఖనిజాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తున్నాయని జీఎస్ఐ పేర్కొంది. టెక్నాలజీ అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ వైపు భారత్ సిద్ధమవుతున్న తరుణంలో.. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఖనిజ వనరులు కీలక పాత్ర పోషించనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.మన దేశంలో సహజ ఫ్లేక్ గ్రాఫైట్‌కు అత్యంత ముఖ్యమైన దేశీయ వనరుగా అరుణాచల్ ప్రదేశ్ అవతరించింది. వెస్ట్ సియాంగ్, పాపుమ్ పారే, లోయర్ సుబన్సిరి జిల్లాల్లో గ్రాఫైట్ ప్రధాన నిక్షేపాలను గుర్తించారు. అక్కడ 17.89 మిలియన్ టన్నులకు పైగా గ్రాఫైట్ వనరులు ఉన్నాయని జీఎస్ఐ అంచనా వేసింది. ఈ ప్రాంతంలోని గ్రాఫైట్ సాధారణంగా 5 శాతం నుంచి 25 శాతం వరకు స్థిర కార్బన్ కంటెంట్‌తో కూడిన సన్నని మధ్యస్థ ఫ్లేక్‌లను కలిగి ఉంటుందని తెలిపింది. ఇది లిథియం–అయాన్ బ్యాటరీ అనోడ్‌ల వంటి వాటికి అనుకూలమైన ముడి పదార్థంగా చేస్తుందని పేర్కొంది. ఇక అరుణాచల్ ప్రదేశ్‌లోనే మరో ప్రధాన ఖనిజం వెనాడియంను గుర్తించారు. స్టీల్ మిశ్రమాలు, ఇతర పారిశ్రామిక అవసరాల్లో ఈ వెనాడియంను ఉపయోగిస్తారు. 13.79 మిలియన్ టన్నుల వెనాడియం ఉంటుందని అంచనా వేస్తున్నారు.అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో జీఎస్ఐ చేసిన పరిశోధనల్లో భూమిలోని అరుదైన మూలకాలు ఉన్నట్లు తెలిసింది. అస్సాంలో వెయ్యి నుంచి 5 వేల పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) గాఢతతో భూమిలోని అరుదైన మూలకాలు ఉన్నట్లు జీఎస్ఐ కనుగొంది. మేఘాలయలో 3,646 నుంచి 5,100 పీపీఎం మధ్య భూమిలోని అరుదైన మూలకాలు విలువలను చూపించాయని పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, అస్సాం రాష్ట్రాల్లో లిథియం నిక్షేపాల సూచనలు ఉన్నాయని జీఎస్ఐ నివేదిక వెల్లడించింది. అయితే వీటి అన్వేషణ ఇంకా ప్రారంభ దశల్లోనే ఉన్నప్పటికీ.. మన దేశం లిథియం కోసం దిగుమతులపైనే భారీగా ఆధారపడటాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. వీటికి సంబంధించి మరింత అన్వేషణ చేయాల్సిందే. అదే సమయంలో భూరసాయన సర్వేలు, పెట్రోగ్రాఫిక్ అధ్యయనాల ద్వారా లక్ష్యంగా చేసుకుని నాగాలాండ్, మణిపూర్‌లోని ఒఫియోలైట్ కాంప్లెక్స్‌లతో సంబంధం ఉన్న నికెల్, కోబాల్ట్‌ను కనుగొన్నారు.

## బాపురంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





హాలహర్వి, జూలై 15 (శ్రీచక్ర): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో హాలహర్వి మండలం, బాపూరం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు సుంకయ్య స్వామిచే శ్రీమద్రామాయణంపై ధార్మిక ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు జరిగాయి. ధార్మిక వ్యాప్తిలో భాగంగా బాపురం నందు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపిటిసి సభ్యులు ప్రహ్లాద రెడ్డి, శ్రీరామాలయం కమిటీ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బసవరాజు, ప్రధాన కార్యదర్శి చిదానంద, కోశాధికారి పార్థన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి

### ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని వివరించిన మంత్రి టి.జి భరత్



కర్నూలు, జూలై 15(శ్రీచక్ర): ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని 24వ వార్డు లక్ష్మీ నగర్లో ఆయన సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎన్నికల సమయంలో మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు వయస్సుని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు వైఎస్ఆర్సిపి నేతలు తప్ప మరెవరు చేయరన్నారు. ఇప్పటికే ప్రజలు వీరికి 11 సీట్లు ఇచ్చారని.. ఇలాంటి వైఖరి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో అవి కూడా దక్కవన్నారు.

## చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యకూడదు..

## కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి...







వెల్దుర్తి జులై 15 (శ్రీ చక్ర) : మేజర్ గ్రామపంచాయతీ అయినటు వంటి వెల్దుర్తి పట్టణం నందు మంగళవారం కర్నూలు డివిజనల్ అధికారి రమణారెడ్డి చెత్త నుండి సంపద వృద్ధిని పంచాయతీ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ లో భాగంగా15 వార్డులలో మంగళవారం ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా డివిజనల్ అభివృద్ధి అధికారి కర్నూలు రమణ రెడ్డి వెల్దుర్తి 13 వార్డులో సందర్శించి గ్రామం లోని ప్రజలతో మాట్లాడారు, ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా రిక్షాలు మరియు ట్రాక్టర్ లో వెయ్యాలి అని సూచించారు, ఆ తర్వాత నక్కల తిప్ప దగ్గర ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు వర్మ కంపోస్ట్ తయారీ మరియు విక్రయాల గురించి అడిగారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ సార్ మరియు పంచాయతీ కార్యదర్శి కె లక్ష్మీనాథ్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలకు రాజధానిగా కర్నూలు ఎదుగుతుంది

### గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ.





కర్నూలు స్పోర్ట్స్, జూలై 15 (శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని అయితే కర్నూలు నగరం క్రీడలకు రాజధానిగా ఎదుగుతుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి అత్యాపాత్య ఎంపిక పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూల్ నగరంలో క్రీడలకు ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని చెప్పారు. ఈ పోటీలలో జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆ పోటీల్లో కర్నూలు జట్టు విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ దేహదారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక బలం పెరగడంతో పాటు బ్రీతింగ్ అధికంగా తీసుకోవడం వల్ల మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందని వివరించారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించాలంటే ముఖ్యంగా పోషక ఆహారం తీసుకోవాలని, బి కాంప్లెక్స్ టాబ్లెట్లు, పండ్లు, ఆకుకూరలు తినడం వల్ల క్యాన్సర్ లాంటి జబ్బులు రాకుండా ఉంటాయని చెప్పారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించాలంటే వారికి ఏకాగ్రత అవసరమని దీనివల్ల వారు చదువులో కూడా రాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అత్యాపాత్య సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే,కలెక్టర్,కమిషనర్



తిరుపతి,జూలై 15(శ్రీచక్ర):నగరపాలక సంస్థ పరిధిలోని వినాయకసాగర్ లో 3.30 కోట్ల రూపాయలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ రఘువంశీ,డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2021లో స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు 17.95 లక్షలతో టాయిలెట్స్ ను నిర్మించగా అవి మంగళవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని అన్నారు. వాకర్స్ కోసం ఆప్కాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటను ప్రారంభించామని అన్నారు.వినాయక సాగర్ ను సర్వాంగసుందరంగా తయారు చేస్తామని అన్నారు.తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు.కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ వినాయకసాగర్ లో అధునాతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ తిరుపతి వాసులకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఒపిల్లలు,పెద్దలు,ఈతకు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 25 కి 21మీటర్ల పొడవు,ఆరు అడుగుల లోతు నుంచి 15 అడుగుల లోతుతో అధునాతన ఫిల్టరేషన్ తో స్విమ్మింగ్ పూల్ నిర్మించినట్లు ఆయన తెలిపారు. 20 రోజుల్లో స్విమ్మింగ్ పూల్ నిర్వహణ టెండర్ పిలవడంతో పాటు ప్రొఫెసనల్ కోచ్ ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన చెప్పారు.వినాయకసాగర్ లో రోజు రెండు వేల మంది వాకర్స్ వాకింగ్ వస్తారని వారి దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.మరో ఇరవై రోజుల్లో గ్లో గార్డన్ ప్రార్భించనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు.అందులో భాగంగా వినాయక సాగర్ కూడా సుందరంగా తీర్చి దిద్దామని అన్నారు. స్విమ్మింగ్ పూల్ కూడా ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అధునాతనంగా ఈ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నారాయణ,రాధా రెడ్డి,అనిల్ కుమార్,డిప్యూటీ కమిషనర్ అమరయ్య,స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి,సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్,ఈ.ఈ.రవి,అధికారులు,ప్రజా ప్రతినిధులు,వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ ఉద్యోగాలు, ఫేక్ అపాయింట్మెంట్ లేటర్ల తో ఆన్ లైన్ మోసాలు

**ఎటువంటి ఉద్యోగానికైనా ముందుగా డబ్బు అడిగితే అది మోసం**
**నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలి :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జూలై 15 (శ్రీచక్ర): ఇటీవల కాలంలో ఆన్‌లైన్ ద్వారా (జాబ్ ఫ్రాడ్స్ ) నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయ/అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారు. యువత అధిక ఆదాయ ఆశ , విదేశీ అవకాశాల పేరుతో మోసానికి గురవుతున్నారు. మోసాల విధానం / పద్ధతులు: నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల పేరిట మోసాలు : యూపీఎస్సీ , ఎస్సీ , రిఆర్బీ , ఏపీపీఎస్సీ వంటి సంస్థల పేరు తో ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు. ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం" అనే నకిలీ వెబ్‌సైట్లు/డొమెయిన్‌లు ఉపయోగించడం (ఉదా: గౌట్జాబ్స్ -కెరీర్ .కమ్ వంటివి).ప్రైవేట్/ఇంటర్నేషనల్ కంపెనీల మోసాలు:? ఎ కంపెనీలు, దుబాయ్, కెనడా, సింగపూర్ వంటి దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెబుతారు.? ప్రాసెసింగ్ ఫీజు, వీసా ఛార్జీలు పేరిట పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటారు.? ఇంటర్వ్యూ లేకుండా, నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తారు. ఓటీపీ/డేటా మోసం:జాబ్ అప్లికేషన్ పేరిట వ్యక్తిగత డేటా తీసుకొని అక్రమంగా ఉపయోగించడం. బ్యాంక్ డీటెయిల్స్, ఓట్ పి లు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సమాచారం తీసుకోవడం.జిల్లాలో ఇటీవల నమోదైన సంఘటనలు: కేసు 1: ఓ డిగ్రీ విద్యార్థిని "రిలయన్స్ హార్ డిపార్ట్‌మెంట్" అని చెప్పి రూ. 15 వేలు తీసుకొని మోసానికి గురి చేశారు. కేసు 2: ఓ యువకుడు "కెనడాలో ఉద్యోగం" అనే పేరుతో రూ. 85 వేలు వీసా ఫీజు చెల్లించి మోసపోయాడు. కేసు 3: " ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు" అంటూ నకిలీ ఫారంలు పంపించి డబ్బులు వసూలు చేశారు. ప్రజలకు సూచనలు: ఉద్యోగ నోటిఫికేషన్లను మాత్రమే అధికారిక వెబ్‌సైట్లలో పరిశీలించండి (ఉదా: ఎచ్టీటీపీఎస్ :డబల్యూడబల్యూడబల్యూ .ఏపీ .గోవ్ .ఇన్ , ఎచ్టీటీపీఎస్ ://ఎస్సీ .నిక్ .ఇన్ )ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం ఇస్తామంటే ? అనుమానం ఉండాలి.ఎటువంటి ఉద్యోగానికైనా ముందుగా డబ్బు అడిగితే అది మోసం కావచ్చు.వ్యక్తిగత సమాచారం/బ్యాంక్ డీటెయిల్స్ ను ఎవరికీ పంచవద్దు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా ఇలాంటి మోసాల గురించి చైతన్యం చేసి అవగాహన పరచండి.ఫిర్యాదు చేయడానికి:సైబర్ హెల్ప్‌లైన్: 1930 సైబర్ క్రైమ్ పోర్టల్: డబల్యూడబల్యూడబల్యూ .సైబర్క్రైం .గోవ్ .ఇన్ అత్యవసర సమాచారం కోసం: మీ సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించండి. అప్రమత్తతే రక్షణ అని , ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, నిజమైన ధృవీకరణ లేకుండా ఎటువంటి ఆర్థిక లావాదేవీ చేయకూడదని, కొత్త కొత్త రూపాలలో మోసగాళ్లు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ**



కర్నూలు, జూలై 15(శ్రీచక్ర): నగరంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, బిర్లా కాంపౌండ్, సి.క్యాంపు ప్రాంతాల్లో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. అలాగే పాతనగరం చిదంబరావు వీధిలో శిథిలావస్థకు చేరిన అమీర్‌మియ్యా భవనాన్ని పరిశీలించారు. అంతకుముందు శ్రీరామ్ నగర్, దేవనగర్, గాయత్రీ ఎస్టేట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా రహదారులపై ట్రాఫిక్ ఏర్పడకుండా, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని చెప్పారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, బిల్డింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారుడు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జయతీర్థుల ఆరాధన వేడుకలు



మంత్రాలయం,జూలై 15,(శ్రీచక్ర ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో జయతీర్థుల ఆరాధన వేడుకలు వైభవంగా జరిగాయి.మంగళవారంమఠంపీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, జయతీర్థుల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, అభిషేకాలు చేశారు.స్వర్ణ రథంపైశ్రీజయతీర్థుల చిత్ర పటాన్ని ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ, మహిళా భక్తుల భజనమండలి సభ్యులు, కోలాటాలు, నృత్యాలు మధ్య ఘనంగాఊరేగించారు. ఉంజాలసేవామండపంలో భక్తులకు జయతీర్థుల ప్రవచనాలు , అనుగ్రహ సందేశం ఇచ్చారు. . అనంతరం శ్రీ మూల రామ దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించి, దూప దీప నైవేద్యాలుసమర్పించారు.భక్తులుముందుగా గ్రామ దేవత మంచాలమ్మనుదర్శించుకొని, రాఘవేంద్రస్వామి మూల బృందావనన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతులు సుభదేంద్రతీర్థులు భక్తులకు ఫల పుష్ప మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవచార్, కుర్డీ జయతీర్థాచార్, తదితర మఠం అధికారులు, అర్చకులు, పండితులు, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరెకటిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

**-అధ్యక్షులు కళ్యాణకారి రానోజి రావు**
**-మంత్రాలయం తాలుకా ఆరెకటిక సంఘం నూతన కమిటీ ఎన్నిక**

మంత్రాలయం, జూలై 15,(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గంలో ఆరెకటిక సంఘం సభ్యులు, సోదరుల సహాకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రాలయం తాలూక ఆరెకటిక సంఘం అధ్యక్షులు కళ్యాణ కారి రానోజి రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రైవేటు వసతి గృహంలో నూతనంగా మంత్రాలయం తాలూక ఆరెకటిక సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం గౌరవ సలహా దారులు రాంపురం కళ్యాణకారి సోమోజిరావు, గౌరవ అధ్యక్షులు కళ్యాణకారి నరసింహ రావు, అధ్యక్షులు కళ్యాణకారి రానోజి రావు, ఉపాధ్యక్షులు కళ్యాణకారి భీమోజీ రావు, కళ్యాణకారి భర్మోజీ రావు, ప్రధాన కార్యదర్శి నిజంకారి బందోజీ రావు, ఉప కార్యదర్శి కళ్యాణకారి నరేష్ రావు, కోశాధికారి కళ్యాణకారి హుసేంజీ రావు, కళ్యాణకారి ఖాసీంజీరావు, కళ్యాణకారి తులసి రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కళ్యాణకారి సురేష్ రావు, కళ్యాణకారి రవి రావు, చాకడోణ నిజంకారి రాఘవేంద్ర రావు, అరగిద్ద ధర్మకారి ఈరన్న,కళ్యాణకారి ఈరన్న, కళ్యాణకారి హరి, కళ్యాణకారి సుందర్ రావు, కళ్యాణకారి శివ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరెకటిక సంఘానికి ప్రధాన మూలాలైన సభ్యులుగా కళ్యాణకారి హుసేని, కళ్యాణకారి ఏకే రాఘవేంద్ర, కళ్యాణకారి చిన్న సురేష్, ఎరిగేర డోణకారి మహేష్, కె. భీమ, కళ్యాణకారి చిన్న భీమోజీ లను ఎన్నుకున్నారు. అనంతరం ఆరెకటిక కుల బంధువులు కమిటీ సభ్యులందరినీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు.



## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా :రాత్రి వేళ గస్తీ పటిష్టం





కర్నూలు, జూలై 15 (శ్రీచక్ర): విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో కర్నూల్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ తో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ట చేశారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించారు. ప్రజల భద్రత మరియు రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు ఢ రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టారు.ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ ఏఐటియుసి మాధవస్వామి డిమాండు**





వెల్దుర్తి జులై 15 (శ్రీ చక్ర ):వెల్దుర్తిలో ఉన్న చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలని చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు. అనిల్.ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయం వరకు ధర్నా చేయడం జరిగింది అనంతరం ఎంపీడీవో మేడం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి మాట్లాడుతూ పేదలు తమ జీవనోపాధి కోసం తోపుడు బండ్లు, చికెన్ షాపులు,టీ స్టాళ్లు తదితర చిన్నషాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఇలాంటి పేదలు చిన్న షాపులు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్న వారిపై సుంకం రద్దు చేయాలన్నారు. అదేవిధంగా సుంకం వసూలు చేసే వాళ్ళు మహిళలపై దురుసుగా మాట్లాడుతూ దాడులు చేస్తూ సుంకం వసూలు చేస్తున్నారు. అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారిని డిమాండ్ చేశారు. అనంతరం బి మాధవస్వామి టి కృష్ణ మాట్లాడుతూ మార్కెట్లో కనీస త్రాగునీరు మరియు వీధి దీపాలు మరియు మరుగుదొడ్లు వర్షం వస్తే వ్యాపారస్తులు తలదాచుకున్నందుకు గుడారాలు కూడా లేకుండా అధిక సుఖాలు వసూలు చేయడం వ్యాపారస్తులకు శాపంగా మారిన సుంకం వసూలు చేయడం వాళ్ళ రక్తాన్ని జలగల్లా పీలుస్తూ సుఖాన్ని వసూలు చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వ్యాపారస్తులకు న్యాయం జరిగేలా వ్యవహరించాలి లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత వృద్ధితంగా చేస్తామని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శివ, చిన్నమాదులు, చిన్న వ్యాపారస్తులు నాయకులు సూరి, చికెన్ భాష, వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తుంగభద్ర నది తీరంలో కట్టుదిట్టమైన భద్రతా

**-స్నానాలకు భక్తులు ఎవరు నదిలోకి వెళ్ళరాదు -సిఐ రామానుజులు**



మంత్రాలయం , జూలై ,15,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం వెనుక తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మంత్రాలయం సిఐ రామానుజులు తెలిపారు. మంగళవారం ఆయన తుంగభద్ర నది తీరంలో మైకు ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. తుంగభద్ర నదిలో స్నానానికి భక్తులకు ఎవరు వెళ్ళారాదని , తుంగభద్ర నది తీరంలో చేపట్టిన భద్రత ఏర్పాట్లు పై ఆయన పర్యవేక్షించారు.భక్తులు స్నానాలు కొరకు నదిలో వెళ్లకుండా షవర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## శ్రీ మఠంలో కర్ణాటక దేవాదాయ శాఖ మంత్రి



మంత్రాలయం , జూలై 15, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర దేవాదాయ, రవాణా శాఖ మంత్రి రామలింగ రెడ్డి మంగళవారం వచ్చారు. వీరికి హెలికాప్టర్ మైదానంలోవైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్,మంత్రాలయం వైఎస్సార్ సీపీ సీపీ మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డిపుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.మఠానికి చేరుకున్న ఆయన మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరంఆయన కర్నాటక గెస్ట్ హౌస్ ను పరిశీలించి,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధికి కావాల్సిన నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలన్ని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు.గెస్ట్ హౌస్ గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని. కార్మికులు మంత్రి కి విన్నవించగా,అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో గ్యారంటీ యువజన అధ్యక్ష, ఉపాధ్యక్షులు పవన్ పటేల్, రాధాకృష్ణ రెడ్డి,రాయచూరు రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మికాంతరెడ్డి, రాయచూరు రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య నారాయణ రెడ్డి,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17 వ తేదీన ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, జూలై 15 (శ్రీచక్ర): ఈ నెల 17 వ తేదీన ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉన్న సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..మంగళవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా పర్యటన ఏర్పాట్ల అంశం పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి ఉదయం 11 గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కి చేరుకుంటారన్నారు. అనంతరం అక్కడ నుండి నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసిన తర్వాత పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారన్నారు... అనంతరం కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసి విజయవాడ విమానాశ్రయానికి వెళ్తారన్నారు.. ఈ మేరకు తాత్కాలిక పర్యటన వివరాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు..ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో బందోబస్తు కు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అదనపు ఎస్పీ ని ఆదేశించారు... ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని డిఆర్వో, కర్నూలు ఆర్డీఓ, ఓర్వకల్లు తహసీల్దార్ లను ఆదేశించారు... ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్, మెడికల్ టీమ్ లను, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. ఫైర్ కి సంబంధించిన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్ శాఖ తో కోఆర్డినేట్ చేసుకొని కాన్వాయ్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ డిటిసి ని ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఇంచార్జి డిఎమ్హెచ్ ఓడా.భాస్కర్‌రాజు , డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర గురుకులంలో ఏడుగురు విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ




సత్యవేడు,జూలై 15(శ్రీచక్ర):తిరుపతి జిల్లా సత్యవేడు జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న ఏడుగురు విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.మంగళవారం పాఠశాల ప్రాంగణంలో దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్రీయ బాల కిషోర్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల పాఠశాలలో విద్యార్థులకు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఏడుగురు విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించారు.ఈ క్రమంలో తిరుపతి డాక్టర్లు ప్రత్యూష,ప్రసాద్,గుణశేఖర్ తదితరుల బృందం తన సొంత నిధులను వెచ్చించి విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను అందించినట్టు ఈ సందర్భంగా దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ పేర్కొన్నారు.అధికంగా పిల్లలు టీవీలకు దగ్గరగా అతుక్కుపోవడం,కంటికి సరైన విశ్రాంతి ఇవ్వకపోవడం తదితర కారణాలవల్ల చిన్నతనంలోనే పిల్లల్లో దృష్టిలోపం ఏర్పడుతున్నట్టు ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరూ రెటీన దెబ్బతినకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉచితంగా కంటి అద్దాలు అందుకున్న వారిలో విద్యార్థులు శశాంక్ శివ,రాజకుమార్,రాజా వినమ్,ఏ. విష్ణువర్ధన్,సంతోష్,అన్నారపుచరణ్, జి.విష్ణువర్ధన్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పిఎస్సి ఎంపిహెచ్ఈ ఓ సుబ్రహ్మణ్యం,ఎంఈఓ టు ఉష,టీచరు దీప సద్గుణం,మీరమ్మ,బుజ్జమ్మ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వాకా.విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో..,చెందోడు లో ముమ్మరంగా ఇంటింటికి టీడీపీ ప్రచారం..,




కోట జూలై 15 (శ్రీ చక్ర): కోట మండలం చెందోడు(విద్యానగర్) పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం ప్రచారం మంగళవారం తిరుపతి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వాకా.విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గూడూరు నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గారి ఆదేశాలు మేరకు చెందోడు (విద్యానగర్ )పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపతి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి వాకా.విజయ భాస్కర్ రెడ్డి ఆధ్యరంలో టిడిపి బూత్ కన్వీనర్ చల్లా. శ్రీనివాసులు,చల్లా.రమణయ్య,సీనియర్ టీడీపీ నాయకులు మొగిలిగుంట.వెంకటేశ్వర్లు,కనుపూరు. సుబ్బయ్య,కే ఎస్ ఎస్ సభ్యులు టిడిపి కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరం పై దాడి



జీలుగుమిల్లి జూలై 15 శ్రీ చక్ర మండలం లోని పి.అంకంపాలెం గ్రామ శివారు లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న నాటు సారా తయారీ స్థావరం పై మంగళవారం జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ అధికారి కె.శ్రీనుబాబు అధ్వర్యంలో దాడులు చేశారు.ఈ దాడులలో 5 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని సారా తయారి కి సిద్ధం గా ఉన్న 200 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ఘటన లో ఒక వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు..ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు...

# విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమం

భీమవరం జూలై 15 శ్రీ చక్ర జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఆదేశానుసారం జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళా సంబంధిత నేరాలు మరియు రోడ్డు భద్రతా నియమాలు మొదలగు అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పశ్చిమగోదావరి జిల్లా పోలీసు అధికారులు.. నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి, నేరాల పట్ల అవగాహన కల్పించడానికి జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల లో విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

**సైబర్ నేరాలపై సమగ్ర అవగాహన:**డిజిటల్ ప్రపంచంలో తరచుగా జరుగుతున్న సైబర్ నేరాలు ఫిషింగ్, స్మిషింగ్, ఆన్‌లైన్ మోసాలు (ఉద్యోగ, బహుమతుల లాటరీ, నకిలీ షాపింగ్ వెబ్‌సైట్‌లు), సోషల్ మీడియా భద్రత, సైబర్ బెదిరింపులు, ఓటీపీ, మరియు క్యూఆర్ కోడ్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 మరియు http://www.cybercrime.gov.in/ ని ద్వారా ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

**మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు:**మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, మరియు ఆర్థిక దుష్ప్రభావాలను వివరంగా వివరిస్తున్నారు.





డ్రగ్స్ వ్యసనం నుండి బయటపడాలనుకునే వారికి డీ-అడిక్షన్ సెంటర్లు, కౌన్సిలింగ్ సేవలు, మరియు హెల్ప్‌లైన్ నంబర్ 1972 వంటి అనేక అంశాలను తెలియజేస్తూ, “డ్రగ్స్ రహిత సమాజం” లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిస్తున్నారు.

**మహిళా సంబంధిత నేరాలు:** మహిళలు మరియు బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు, గృహ హింస, సైబర్ వేధింపులు, మరియు బాల్య వివాహాలు వంటి నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆపదలో ఉన్నప్పుడు స్వీయ రక్షణ పద్ధతులు నేర్పి, శక్తి యాప్, పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, మహిళా హెల్ప్‌లైన్ 181, 1098 (పిల్లల కోసం) ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రోత్సహిస్తున్నారు.

**రోడ్డు భద్రతా నియమాలు:**రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో విద్యార్థుల పాత్రను గుర్తిస్తూ, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, వేగ పరిమితులు, సిగ్నల్స్ పాటించడం, మరియు పాదచారుల భద్రత వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు 108కు కాల్ చేసి సహాయం పొందాలని సూచిస్తున్నారు.

## జిల్లాలోని వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరిగిందని, చేరికలు కూడా అదే స్థాయిలో పెరిగేందుకు వసతి గృహాల అధికారులు కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం జూలై 15 శ్రీ చక్ర మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి గూగుల్ మీ ద్వారా వసతి గృహాల నిర్వహణపై జిల్లా ఎస్సీ, ఎస్టి, బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, విద్యార్థులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులను ఆప్యాయంగా బాగున్నారా అని పలకరించారు. విద్యార్థులు ఎంతో సంతోషంతో బదులిచ్చారు. బాగా చదువుకోవాలని సూచించారు. జిల్లాలోని వసతి గృహాలలో ఇప్పటికే ఎన్నో మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా ప్రయత్నం చేశామన్నారు. వసతి గృహాల్లో ముఖ్యంగా టాయిలెట్స్, డ్రైనేజీలు, త్రాగునీరు ఇబ్బంది ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని, కిటికీలకు కూడా దోమల మ్యాట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దోమతెరలు, మంచాలు ఇవ్వడం జరిగిందని, దోమతెరలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఆట పరికరాలు వచ్చాయని ప్రశ్నించారు. వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన మౌలిక వసతులు అనుగుణంగా చేరికలు కూడా ఉండాలని హెచ్ డబ్ల్యు ఓ లకు సూచించారు. విద్యార్థులు కూడా పాఠశాలలో మీ తోటి విద్యార్థులను వసతి గృహంలో చేరేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన హాట్ బాక్సులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

వర్షాకాలం సీజన్ లో సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని హాస్టల్ డ్రైనేజ్ నిర్వహణ పక్కాగా ఉండాలని, పరిసరాలు అంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్యం కలిగితే వెంటనే వైద్యునికి చూపించాలని ఆదేశించారు. విద్యార్థులు ఆహారం తినేటప్పుడు తప్పనిసరిగా చేతులను కడుక్కోవాలని, అలాగే బయట పదార్థాలను తినకూడదని సూచించారు. గూగుల్ మీట్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప రాణి, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారి, వివిధ వసతి గృహాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నప్పుడు కిరాయి తీసుకుని సైకిల్ తొక్కేవాణ్ని!

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



రాజన్న సిరిసిల్ల జూలై 15, (న్యూస్ పల్స్)పేద కుటుంబం నుండి ఈ స్థాయికి చేరుకున్నాఇకపై ప్రతి ఏటా సైకిళ్లను పంపిణీ చేస్తాత్వరలోనే ఎల్ కేజీ పిల్లలకు మోదీ కిట్స్ అందజేస్తా.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటన.సిరిసిల్లలో సైకిళ్ల పండుగ షురూమోదీ గిఫ్ట్ పేరుతో టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేసిన బండి సంజయ్హాజరైన కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు.సైకిళ్లు తీసుకున్న విద్యార్థుల్లో పెల్లుబికిన సంతోషంవిద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన బండి సంజయ్.తాను పేద కుటుంబం నుండి వచ్చానని, సొంతంగా సైకిల్ కూడా ఉండేది కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులంతా పేద కుటుంబాలకు చెందిన వారేనని, ఆ బాధ విద్యార్థులు పడకూడదనే ఉద్దేశంతోనే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తానని ప్రకటించారు. దీంతోపాటు త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్, పేరుతో బ్యాగు, వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ అందజేస్తానని తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్లతోపాటు తంగళ్లపల్లిలో టెన్త్ చదువుకునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ బండి సంజయ్ కుమార్ తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. ఆ సైకిళ్లను అందుకున్న విద్యార్థులు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. జై సంజయ్.. జై జై బండి సంజయ్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులంతా కలిసి సిరిసల్ల పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే: ప్రధాని నరేంద్ర మోదీ గిఫ్ట్ ఈ సైకిల్. ముఖ్యంగా విద్యా, వైద్య రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని మోదీ నిత్యం చెబుతున్నారు. ఆ స్ఫూర్తితోనే సైకిళ్ల పంపిణీ చేపట్టిన. విద్యార్థులకు ఏ ఆస్తి ఉండదు. వారికి సైకిల్ మొట్ట మొదటి ఆస్తి. ఆ మొదటి ఆస్తిని విద్యార్థులకు సమకూర్చడం చాలా సంతోషం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సైకిళ్ల పంపిణీ చేపట్టినం. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయి. సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల స్పెషల్ క్లాసులు మిస్సవుతున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకునే ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తున్న. ఇవి బతుకమ్మ చీరల్లేక క్వాలిటీ లేనివి కావు. ఇవి బ్రాండెడ్ సైకిల్. గతంలో అధికారులకు ఎంతో మంచి చేయాలని భావించినా అప్పటి ప్రభుత్వం స్పందించకపోయేది. అధికారులు సహకరించక పోయేవాళ్లు. ఇప్పుడా ఆ పరిస్థితి లేదు. అధికారులు సహకరిస్తున్నారు. అందుకే సైకిళ్లను పంపిణీ చేస్తున్నం. వచ్చే ఏడాది కూడా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. ఎంపీగా ఉన్నంత కాలం సైకిళ్లను పంపిణీ చేస్తా. దీంతోపాటు ఎల్ కేజీ నుండి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ పేరుతో బ్యాగు, వాటర్ బాటిల్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేస్తా. ఇది ప్రభుత్వ స్కీం కాదు. నా దగ్గరకు వచ్చే సంస్థల సహకారంతో సీఎస్సార్ నిధులను సేకరించి సైకిళ్లను కొనుగోలు చేసినం. నేను చిన్నప్పుడు మీలాగే ఇబ్బందులు పడ్డా. సొంత సైకిల్ కూడా లేకుండే. మాది పేద కుటుంబమే. కానీ సైకిల్ తొక్కాలనే ఆశ ఉండేది. అప్పుడు గంటకు 15 పైసల చొప్పున కిరాయికి తీసుకుని సైకిల్ తొక్కేటోడిని. ఆ పైసలకే నానా ఇబ్బంది పడేవాడిని. ఆ ఇబ్బంది మీకు రాకూడదనే ఉద్దేశంతోనే సైకిల్ పంపిణీ చేస్తున్నం.నేతన్నల పుట్టిల్లు సిరిసిల్ల. సైకిళ్లపై బట్టలు తీసుకెళ్లి గతంలో అమ్మేవాళ్లు. వారంతా ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారు. ఆ కష్టాన్ని గుర్తు చేసుకుని బాగా చదువుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న టీచర్లు మాత్రమే మీకు పాఠాలు బోధిస్తారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో అర్హతలు లేని వాళ్లే ఎక్కువ మంది టీచర్లుగా ఉంటూ చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్యను బోధిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వాళ్లే సివిల్స్ కు ఎంపికవుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రైవేట్ పాఠశాలలు చాలా మేరకు ర్యాంకులు కొంటున్నాయనే విషయాన్ని గుర్తుంచుకోండి.మోదీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. యూపీఏ హయాంలో విద్యకు రూ.68 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే..మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో ఏకంగా 1.28 లక్షల కోట్లను కేటాయించింది. గత 11 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించినం. నవోదయ, ఏకలవ్య, సైకిల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఏమన్నారంటే:విద్యార్థులకు మొట్టమొదట ఇష్టమైనది సైకిల్. ఆ సైకిల్ ను విద్యార్థులకు ఇస్తున్న బండి సంజయ్ ను అభినందించకుండా ఉండలేం. టెన్త్ తరువాత ఏం చేయాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఎస్సార్ ట్రస్టు ద్వారా ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ ను అందజేస్తా. విద్యార్థులకు చదువే ముఖ్యం. ఉన్నత చదువులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుంది. సైకిల్ అందుకున్న ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మంచి ఉద్యోగం తెచ్చుకుని సమాజానికి సేవ చేయడమే బండి సంజయ్ కు ఇచ్చే పెద్ద గిఫ్ట్.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఏమన్నారంటే: సైకిళ్ల పంపిణీ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ఇప్పటికే జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుం టున్నారు. ఈ సంఖ్య వచ్చేసారి మరింత ఎక్కువ పెరిగే అవకాశముంది.జిల్లా ఎస్పీ మహేశ్ ఏమన్నారంటే:ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సైకిళు ఇవ్వడం చాలా సంతోషం. ఎంతో విద్యార్థులకు సైకిల్ ఎంత ముఖ్యమో, ప్రమాదాలకు గురికాకుండా సేఫ్టీగా సైకిల్ తొక్కడం అంతే ముఖ్యం.

# భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..?


అమరావతి, జూలై 15, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఉంటున్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి తొత్తుగా మారారంటూ వైసీపీ నేతలు విమర్శించవచ్చు గాక. కానీ ప్రజాసమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తారని మరోసారి రుజువయింది. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి రావడంతో పాటు వెనక్కు తగ్గినట్లు తెలిసింది. అందుకు కారణం పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలోనే సున్నితంగా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారన్నారు. జనసేనాని పట్టి వెళ్లాలని, అలాగే ప్రత్యర్థుల చేతికి అనవసరంగా ఆరోపణలు చేసేందుకు అవకాశమివ్వకూడదన్న పవన్ అభిప్రాయంతో చంద్రబాబు కూడా ఏకీభవించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతికి మరో ముప్పయి వేల ఎకరాలు అదనంగా రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. తొలి దశలో ఇరవైవేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించాలని నిర్ణయించారు. భూ సమీకరణ జరిపే గ్రామాల్లో గ్రామ సభలను కూడా అధికారులు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ సేకరించిన భూములకు సంబంధించి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వలేదని, కొత్తగా మళ్లీ భూసమీకరణ ఏందంటూ రైతులు కొంత వ్యతిరేకించారు. తొలిదశలో ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చిన భూములకు ఇంకా రైతులకు కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు ఇవ్వకుండానే మళ్లీ మొదలు పెడితే ఎలా అని గ్రామసభల్లో రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. తాము ఇవ్వబోమంటూ కొందరు పవన్ కల్యాణ్ ను కూడా కలిశారు. నిర్మొహమాటంగా చెప్పడంతో... అయితే ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలిసింది. తొలుత తీసుకున్న ముప్పయి ఏడు వేల ఎకరాలకు సంబంధించి భూమిని అభివృద్ధి చేయకుండానే మరోసారి ల్యాండ్ పూలింగ్ అంటూ వెళితే రైతుల్లో కూడా నమ్మకం కలగడం లేదని, తాము ఇప్పటికే తొలిదశలో భూములు ఇచ్చి పదేళ్లు దాటుతున్నా తాము కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని, కనీసం తమకు ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించుకునైనా పిల్లల పెళ్లిళ్లు చేస్తామని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అదనంగా సేకరించాల్సిన భూమి విషయంలో పునరాలోచించుకుంటే మంచిదని సూచించారు. గతంలో కూడా హోం శాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో మహిళలను కించపరుస్తూ పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నార... అదనపు భూసమీకరణపై విపక్షాల నుంచి ప్రజల నుంచి కూడా వ్యతిరేకత వస్తుందని, అది వైసీపీకి అడ్వాంటేజీగా మారే అవకాశముందని, ఆ అవకాశం ఇవ్వకూడదని పవన్ మంత్రివర్గ సమావేశంలోనే అభిప్రాయపడినట్లు తెలిసింది. ఇందుకు నాదెండ్ల మనోహర్ కూడా ఈ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, బలవంతపు భూ సమీకరణ చేయవద్దని కోరినట్లు తెలిసింది. దీనికి తోడు అదనపు భూ సమీకరణపై కనీసం మిత్ర పక్షాలతో మాట మాత్రమైనా చెప్పకుండా, కూటమిలోని మిగిలిన పార్టీల అభిప్రాయం తెలుసుకోకుండా మంత్రులు ప్రకటన చేయడాన్ని కూడా పవన్ తప్పుపట్టినట్లు తెలిసింది. దీంతోనే అదనపు భూ సమీకరణ విషయంలో కొన్నాళ్లు ఆగాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద ఏడాది కాలంలో తొలిసారి ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రివర్గ సమావేశంలో పవన్ తప్పుపట్టినట్లయిందని జనసేన నేతలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గోవా గవర్నర్‌గా నియమించడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. పైడితల్లి అమ్మవారి దీవెనలు అనుకుంటున్నానని తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని అశోక్ గజపతి రాజు తెలిపారు. తాను గవర్నర్ గా నియమితులవుతానని ఊహించలేదని, కానీ తన పేరు ఖరారు కావడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన పేరును ప్రతిపాదించడం.. కేంద్రం ఆమోదించడం చాలా సంతోషంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. మోదీ ప్రధాని కాకపోతే, చంద్రబాబు సీఎం కాకపోతే.. తనకు ఈ గవర్నర్ పదవి వచ్చేది కాదన్న ఆయన గోవా వేరీ ప్రోగ్రెసివ్ స్టేట్ అని గవర్నర్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ధన్యవాదాలు తెలిపారు.

# కనిపించని చంద్రబాబు మార్క్..

విజయవాడ, జూలై 15, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద పెద్ద భారం ఉంది. చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకానికి ఈ టర్మ్ అసలైన సమయమని విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. 1995 నుంచి 2004 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆయన అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి పదవిని నిలుపుకోగలిగారు. తనకు తానే ముఖ్యమంత్రిని కానని, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని ప్రకటించుకున్నారు. ఇక ఆకస్మిక తనిఖీల పేరుతో అధికారులను హడలెత్తించారు. చంద్రబాబుకు గ్లామర్ లేదు. కానీ తన రాజకీయ చాణక్యంతో పలు మార్లు ఒంటిచేత్తో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని తన చేతుల్లోకి తీసుకున్నా కార్యకర్తలను, నందమూరి కుటుంబ సభ్యులను ఒప్పించి మెప్పించగలిగారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత నూతన ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఆయనను ప్రజలు ఎంచుకున్నది కూడా ఆయన నాయకత్వం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకమే. అందుకే ప్రజలు గెలిపించారు. 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పటికీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు. అందుకు తగిన సమయం లేదని ఆయన చెప్పిన కారణాన్ని జనం నమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే హైదరాబాద్ నుంచి రాజధానిని అమరావతికి తరలించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసినా అనేక కారణాలతో జాప్యం జరగడంతో ప్రజలు కూడా చంద్రబాబు చెప్పిన మాటలను విశ్వసించారు. ఇప్పుడు చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. అయితే చంద్రబాబు మార్క్ పాలన ఇప్పటి వరకూ ప్రారంభం కాలేదన్న అభిప్రాయం ప్రజల్లో కనపడుతుంది. సంక్షేమ కార్యక్రమాలను ఆలస్యంగా అమలు చేయడమే కాకుండా అభివృద్ధి పనులను కూడా వేగంగా చేయకపోవడంతో కొంత భిన్నమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. కొత్తగా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేరెన్నిక గన్న పరిశ్రమలు ఏపీకి రాలేదు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయినా అవి పూర్తవుతాయో లేదో తెలియడం లేదు. ఎందుకంటే సరైన వాతావరణ పరిస్థితులు కనిపించడం లేదు. దీనికి తోడు మళ్లీ అదనంగా ఇరవై వేల ఎకరాల భూమిని సేకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఎవరూ హర్షించడం లేదు.. ఏడు పదులు దాటిన వయసులోనూ ఆయన ఇప్పటికీ కష్టపడుతున్నారు. కంపెనీలు రాక కోసం అనేక పర్యటనలు చేస్తున్నారు. ఢిల్లీకి వరసబెట్టి తిరుగుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి సింగపూర్ పర్యటనకు కూడా వెళుతున్నారు. పరిశ్రమల స్థాపన కోసం ఆయన ఐదు రోజుల పాటు సింగపూర్ లోనే ఉంటారు. రేపు ఢిల్లీకి వెళుతున్నారు. రెండు రోజులు అక్కడే ఉండి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజక్టులు, నిధులు గురించి ప్రయత్నం చేయడానికే ఢిల్లీకి వెళుతున్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నారు. అమరావతి రాజధాని మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అయితే పక్కా ప్రణాళికతో వెళుతున్నప్పటికీ అనుకోని అవాంతరాలు ఈసారి కూడా ఆయన అనుకున్నది నెరవేరుతుందా? లేదా? అన్న అనుమానం అందరిలోనూ ఉంది. మరి చంద్రబాబు ఈ గండం నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

# పదవికి వన్నె తెచ్చే గజపతిరాజు...

విజయనగరం, జూలై 15,మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు అనుకున్నట్లే గవర్నర్ పదవి లభించింది. దేశంలో మొత్తం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్ గా ప్రొఫెసర్ ఆషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా రకవీందర్ గుప్తా, గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజును నియమించారు. దీంతో మరో తెలుగు గవర్నర్ బండారు దత్తాత్రేయను మరో రాష్ట్రానికి గవర్నర్ గా నియమిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఇంద్రసేనారెడ్డితో పాటు ఏపీకి చెందిన కంభంపాటి హరిబాబులు గవర్నర్ లుగా ఉన్నారు. అంటే తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు గవర్నర్లకు మాత్రమే అవకాశం ఉందా? అన్న సందేహం కలుగుతుంది.పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికీ సుపరిచితులే. గత ఎన్నికల్లో ఆయనకు విజయనగరం ఎంపీ టిక్కెట్ ఇవ్వకుండా ఆయన కుమార్తె ఆదితి గజపతి రాజుకు విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినప్పుడే రాజుగారు గవర్నర్ అవుతారన్న ప్రచారం మొదలయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం తర్వాత పూసపాటి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా నియమితులైయ్యారు. పెద్దాయన అంటే పార్టీలో అందరికీ గౌరవమే. నీతికి నిజాయితీకి పేరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా చేసినా ఎటువంటి ఆరోపణలు ఆయనపై రాలేదు. నిక్కచ్చిగా ఉండే నేతల్లో అశోక్ గజపతి రాజు ఒకరు.ప్రస్తుతమున్న రాజకీయాల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని డిసైడ్ అయి తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు ఎటువంటి పదవి లేకుండా ఏడాది నుంచి కోటలోనే పరిమితమవుతుండటం ఆయనను అభిమానించే వారికి మనస్తాపం కలిగించేదే. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన ట్రస్ట్ విషయంలోనూ ఇబ్బంది పెట్టింది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది.టీడీపీలో సీనియర్ నేతలను పక్కన పెట్టాల్సి రావడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడంతో ఆయనకు గత ఎన్నికల్లో టిక్కెట్ నాయకత్వం ఇవ్వలేదు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమిస్తారని ఎప్పటి నుంచో ప్రచారం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు కూడా తనకు రావాల్సిన సమయంలోనే వస్తుందని, అప్పటి వరకూ వెయిట్ చేయడమే తప్ప ఏం చేయలేమని గ్రహించిన రాజుగారు ఏడాది కాలం నుంచి మౌనంగానే ఉంటున్నారు. 1951లో జన్మించిన అశోగ్ గజపతిరాజు గ్వాలియర్ లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. మంచి భావాలు కలిగిన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. చంద్రబాబు కేబినెట్ లో క్షత్రియ సామాజికవర్గానికి మంత్రి పదవి దక్కనప్పుడు కూడా పూసపాటి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఖాయమని అనుకున్నారు. ఈలోపు డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణరాజును నియమించడంతో క్యాబినెట్ ర్యాంక్ కావడంతో ఇక అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గిరీ రాదేమోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కానీ అందరి ఆలోచనలు పటాపంచలు చేస్తూ ఆయన గవర్నర్ గా నియమిస్తూ విజయనగరం జిల్లా?లోనే కాకుండా రాష్ట్రంలోని టీడీపీ అభిమానులందరూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



# కలకలం రేపుతున్న విజయిసాయి ట్వీట్

విజయవాడ, జూలై 15, నేను రాజకీయాలకు దూరంగా ఉన్నానేమో కానీ రాజకీయం మాత్రం నా నుంచి దూరంగా లేదు" అంటూ అప్పట్లో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఇప్పుడు విజయసాయిరెడ్డికి కరెక్ట్‌గా సరిపోతుంది. తనకు ఈ రాజకీయాలు వద్దు వ్యవసాయం చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయి ఆరు నెలలు దాటింది. అయినా సరే ఆయనను మాత్రం రాజకీయాలు వదలడం లేదు. ఏదో రూపంలో రాజకీయాల్లో ఆయన పేరు వినిపిస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో మరింత ఎక్కువైంది. వీటికి తోడు ఆయన చేసిన ట్వీట్ మరింత ఆసక్తిని రేపుతోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చూస్తే మాత్రం ఆయన రాజకీయ రంగ పునఃప్రవేశానికి రెడీ అయినట్టు స్పష్టమవుతోంది. అయితే ఏ పార్టీలోకి వెళ్తారు ఆయనకి ఉన్న ఆప్షన్స్ ఏంటో ఒక్కసారి పరిశీలిస్తే... విజయసాయిరెడ్డి వైసీపీలోకి



రావాలని ఓ వర్గం నేతలు బలంగా కోరుకుంటున్నారు. ఈ మధ్య వైసీపీ సోషల్ మీడియాలో కూడా విజయసాయి రెడ్డి రీ ఎంట్రీపై చర్చ సాగింది. దీన్ని కొందరు స్వాగతిస్తుంటే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తే ప్రత్యర్థులకు చుక్కలే అంటూ కూడా కొందరు కామెంట్ చేశారు. దీన్ని వ్యతిరేకించిన వాళ్లు కూడా అదే రేంజ్‌లో ఉన్నారు. ఆయన్ని నమ్మే పరిస్థితిలో జగన్ లేడనే వాళ్లు లేకపోలేదు. అయితే వైసీపీ అధినాయకత్వంపై విజయసాయిరెడ్డి ఘాటుగానే విమర్శలు చేశారు. సజ్జల, వైవి సుబ్బారెడ్డిన టార్గెట్ చేస్తూ ఆరోపణలు గుప్పించారు. జగన్‌పై ఎలాంటి విమర్శలు చేయకపోయినప్పటికీ వారి మాటలు విని తనపై ద్వేషం పెంచుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన్ని మళ్లీ వైసీపీ అక్కున చేర్చుకుంటుందా అనేది అనుమామే. అయితే ఇంతకంటే దారుణంగా మాట్లాడిన వాళ్లనే జగన్ అక్కున చేర్చుకొని మంత్రిపదవులు ఇచ్చారని వారితో పోల్చుకుంటే విజయసాయిరెడ్డి చాలా బెటర్ అంటున్నారు. బొత్స, ధర్మాన ప్రసాదరావు, వంశీ లాంటి వాళ్లను గుర్తు చేస్తున్నారు.ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానించినా మిగతా నాయకులతో పొసగడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారిపై విమర్శలు చేసిన వ్యక్తి ఇప్పుడు వారితో కలిసి పని చేసే పరిస్థితి ఉంటుందా అనేది అనుమానే అంటున్నారు. ఆయన స్థాయికి తగ్గట్టు ఉండదని భవిష్యత్‌లో ఎలాంటి పదవుల్లో కూడా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే మాట గట్టిగా వినిపిస్తోంది. అందుకే అలాంటి ఆలోచన విజయసాయిరెడ్డి చేయకపోవచ్చని మాట బలంగా వినిపిస్తోంది. రెండో ఆప్షన్ బీజేపీ. విజయసాయిరెడ్డికి బీజేపీ అధినాయకత్వం వద్ద మంచి పలుకుబడే ఉంది. వైసీపీతో పోల్చుకుంటే బీజేపీ నేతలతో ఎలాంటి విభేదాలు లేవు. కేవలం రాష్ట్రంలో టీడీపీ, జనసేన నేతలు మాత్రమే అభ్యంతరం చెప్పే అవకాశం ఉంది. ఢిల్లీ నుంచి నెల్లూరు బీజేపీ వరకు అందరూ ఆయన్నిఆహ్వానించే వాళ్లే అంటున్నారు. ఉన్న రెండు ఆప్షన్స్‌లో దీనికే విజయసాయిరెడ్డి మొగ్గు చూపుతారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. భగవద్గీత శ్లోకం చెప్పిన విజయసాయి రెడ్డి బీజేపీలోకి వెళ్తున్నట్టు హింట్ ఇచ్చారనే వారు ఉన్నారు. ప్రతిపక్షంతోపాటు అన్ని రాజకీయా పార్టీలు రాజధర్మాన్ని పాటించాలనే స్టేట్మెంట్‌తో తన ట్వీట్ ప్రారంభించారు. కర్మణ్యే వాధికారస్తే అనే శ్లోకంతో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కర్మలను ఆచరించడంపైనే అధికారము ఉంటుందని వాటి ఫలితాలపై ఉండదని చెప్పుకొచ్చారు. ఆ ఆ ఫలితాలకు కారణం కాకూడదని అలాగనే పనులు చేయకుండా ఉండొద్దని అన్నారు. ఇది కచ్చితంగా తన పొలిటికల్ రీ ఎంట్రీపై ఇచ్చిన హింటే అంటున్నారు అభిమానులు. ఈ ట్వీట్‌పై మరో వాదన కూడా వినిపిస్తోంది. లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డిని మరోసారి సిట్ పిలిచింది. దానిని ఉద్దేశించే పెట్టి ఉంటారని అంటున్నారు. సిట్ విచారణ ఫలితం ఎలా ఉన్నా సరే నీకు తెలిసింది చెప్పి రావడం ధర్మం అనే యాంగిల్‌లో ఈ ట్వీట్‌ను డీ కోడ్ చేస్తున్నారు మరికొందరు. ఏమైనా సరే విజయసాయిరెడ్డి మాత్రం ఒక్క ట్వీట్‌తో అందరి బుర్రలకు పని చెప్పారు. ఆయన సీఏ బుర్రలో ఏముందో తెలియదు కానీ దాన్ని డీ కోడ్ చేసే పని మాత్రం సోషల్ మీడియాకు ఇతరులకు ఇచ్చేశారు. దీనిపై ఎవరు ఎన్ని విశ్లేషణలు చేసినా సిట్ విచారణకు వచ్చినప్పుడు ఆయన చెప్పే విషయాల కోసం మరికొందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఆర్టీసీ టిక్కెట్లపై 100 వరకు తగ్గింపు

అనంతపురం, జూలై 15 ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు బంపరాఫర్ ప్రకటించింది.. బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం నుంచి కొన్ని ప్రధాన నగరాలకు వెళ్లే బస్సులు ఛార్జీలను తగ్గించారు. ఈనెల 31 వరకు తగ్గింపు ఛార్జీలు అమల్లో ఉంటాయని.. వెన్నెల ఏసీ, స్లీపర్ బస్సుల్లో 20 శాతం, ఇంద్ర బస్సులకు 15 శాతం ఛార్జీలు తగ్గించినట్లు తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడకు ఈ ఛార్జీలు తగ్గించామన్నారు. అనంతపురం నుంచి వెళ్లడంతో పాటుగా తిరుగు ప్రయాణంలో కూడా ఈ ఛార్జీలు వర్తిస్తాయన్నారుతాడిపత్రి నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గతంలో బస్ ఛార్జీ రూ.1105 ఉంటే.. తాజాగా ఆ రేటు రూ.884కు తగ్గించారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడ వెళ్లేందుకు గతంలో రూ.961 ఉంటే.. తాజాగా రూ.817కు తగ్గించారు. అనంతపురం నుంచి చెన్నైకు గతంలో రూ.832 ఉంటే.. తాజాగా దానిని రూ.708కు తగ్గించారు. అనంతపురం నుంచి తిరుపతికి గతంలో రూ.579 ఉంటే.. తాజాగా ఆ ధరను రూ.493కు తగ్గిస్తూ ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంటే ఒక్కో రూట్‌లో రూ.100 నుంచి రూ.150 వరకు ఛార్జీలను తగ్గించింది ఆర్టీసీప్రైవేటుకు దీటుగా ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించినట్లు ఆర్ఎం సుమంత్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాసం కావడంతో పెద్దగా ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో.. ఆర్టీసీకి ఆదాయం పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నామన్నారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఊరట లభించింది అని చెప్పాలి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.అనంతపురం మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని ఆయా డిపోల్లో బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏసీ బస్సుల్లోనే ఎక్కువశాతం ఛార్జీలను తగ్గించారు. ఆ డిపోలో నుంచి హైదరాబాద్ సహా ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల టికెట్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ

విజయనగరం, జూలై 15, చారిత్రక బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ ఎంపిక అయ్యింది. ఈ అవార్డును విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జులై 15న ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.బొబ్బిలి వీణ సరస్వతి వీణగా ప్రసిద్ధి గాంచింది. ఈ సంగీత వాద్యాన్ని దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ గౌరవంగా చూస్తారు. వీణ నిర్మాణంలో ఉపయోగించే పనస మరియు సంపంగి చెక్కలతో తయారుచేయడం ఈ వీణ యొక్క ప్రత్యేకత. ఇక్కడ తయారయ్యే గిఫ్ట్ వీణలు కూడా విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. వీటిని జ్ఞాపికలుగా ప్రసిద్ధ వ్యక్తులకు బహూకరించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. బొబ్బిలి వీణ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక గౌరవాలను సంపాదించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ వీణను చూసి అభినందించగా, జి-20 సదస్సు, విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ వంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో వీణ ప్రదర్శనలు ప్రపంచానికి పరిచయం అయ్యాయి. బొబ్బిలి వీణ చిత్రంతో పోస్టల్ స్టాంపులు, నాణేలు కూడా ముద్రించబడ్డాయి. వీణలు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి అవుతుండటంతో ఈ హస్తకళకు మంచి మార్కెట్ ఏర్పడింది.వీణ తయారీ ప్రధానంగా బొబ్బిలి పట్టణానికి సమీపంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతుంది. ఈ గ్రామంలోని దాదాపు పలు కుటుంబాలు బొబ్బిలి రాజుల కాలం నుంచి వీణ తయారీలో నిమగ్నమై జీవనం కొనసాగిస్తున్నాయి. గతంలో వీణ తయారీకి వినియోగించే పనస కలప కొరత ఏర్పడిన నేపథ్యంలో కలప కొరతను అధిగమించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పనస చెట్ల సాగును పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది ఈ కళను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. ఓడీఓపీ కింద లభించిన ప్రస్తుత గుర్తింపు బొబ్బిలి వీణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా మరింతగా పెంచనుంది. సంస్కృతి, సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్న బొబ్బిలి వీణ, భారతీయ కళా సంపదకు గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. ఇప్పుడు ఓడీఓపీ అవార్డు రూపంలో వచ్చిన ఈ గౌరవం, ఈ కళను భవిష్యత్ తరాలకి మరింత చేరువ చేయనుంది.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..

విశాఖపట్టణం, జూలై 15, ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## లార్డ్స్ టెస్ట్‌లో పరాజయం.. పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి పడిపోయిన భారత్..!

లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై ఓటమిపాలైంది. ఈ విజయంతో ఇంగ్లండ్ పాయింట్ల పట్టికలో భారీ మార్పులు. ఆతిథ్య జట్టు భారత్ ముందు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. స్పందనగా టీంమిండియా 170 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. దాంతో బెన్ స్టోక్స్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో 1–2 ఆధిక్యంలో దూసుకెళ్లింది.మూడో టెస్ట్‌లో భారత్‌పై విజయంతో ఇంగ్లండ్ మూడవ స్థానాన్ని చేరుకుంది. భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఇంగ్లండ్ జట్టు ఖాతాలో 24 పాయింట్లు.. 66.67 పాయింట్ల శాతం ఉన్నది. భారత్ మూడు మ్యాచుల్లో ఒక విజయం మాత్రమే సాధించింది. ప్రస్తుతం టీమిండియా ఖాతాలో 12 పాయింట్లు ఉండగా.. 33.33శాతం ఉన్నది.



ఇక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (2025–27) పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన రెండు మ్యాచ్‌లను గెలిచింది. 24 పాయింట్లు, 100 పాయింట్ల శాతం ఉంది. శ్రీలంక 16 పాయింట్లు.. 66.67 పాయింట్ల శాతంతో రెండోస్థానంలో ఉన్నది.భారత్ రెండో ఇన్నింగ్స్ చెత్తగా మొదలైంది. టీమిండియా స్కోర్ 5 వద్ద ఉన్న సమయంలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. జైస్వాల్ ఖాతా తెరువకుండానే అవుట్ అయ్యాడు. కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇద్దరు మంచి షాట్స్ ఆడారు. రెండోవికెట్‌కు 66 బంతుల్లో 36 పరుగులు జోడించారు. బ్రైడాన్ కార్స్ ఈ భాగస్వామ్యానికి తెరదించాడు. నాయర్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. 33 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 14 పరుగులు చేసిన నాయర్ పెవిలియన్‌కు చేరాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 6 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన నైట్ వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు.రెండవ రోజు ఆట 58/4 స్కోరుతో టీమిండియా ఆట మొదలైంది. తొలి సెషన్‌లో జట్టు మూడు వికెట్లు కోల్పోయింది. లంచ్‌కు ముందు రిషబ్ పంత్ (9), కేఎల్ రాహుల్ (39) వికెట్లను కోల్పోయింది. వాషింగ్టన్ సుందర్ ఖాతా తెరువకుండానే అవుట్ అయ్యాడు. ఆ తర్వాత నితీష్ (13) కూడా పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడవ టెస్ట్ ఫలితం మూడవ సెషన్‌లో వచ్చింది. వాస్తవానికి మ్యాచ్ ఫలితం రెండో సెషన్‌లోనే తేలుతుందని భావించినా అలా జరుగలేదు. రెండో సెషన్‌లో రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా భాగస్వామ్యంతో ఫలితం ఆలస్యమైంది. జడేజా 17 పరుగుల వద్ద క్రీజులో ఉన్న సమయంలో భారత్ గెలిచేందుకు 81 పరుగులు అవసరం.బుమ్రా దాదాపు 1.30 గంటలు క్రీజులో ఉండి ఔటయ్యాడు. స్టోక్స్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. తొమ్మిదో వికెట్‌కు బుమ్రా జడేజాతో కలిసి 132 బంతులు ఎదుర్కొని 35 పరుగులు జోడించారు. ఆ తర్వాత సిరాజ్‌తో కలిసి జడేజా 80 బంతుల్లో 23 పరుగులు జోడించారు. సిరాజ్ వికెట్ పడగానే భారత ఆశలు ఆవిరయ్యాయి. ఇంగ్లండ్ స్పిన్నర్ సోషబ్ బషీర్ 5వ బంతిని ఆఫ్ బ్రేక్ వేయగా.. సిరాజ్ డిఫెండ్ చేశాడు. కానీ, పిచ్‌పై పడ్డ బంతి తిరిగి స్పిన్ అవడంతో స్టంప్స్‌ని తాకింది. అనుకోనివిధంగా అవుట్ అవ్వడంతో సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. జడేజా 181 బంతుల్లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. 150 బంతుల్లో తన టెస్ట్ కెరీర్‌లో 25వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇంగ్లాండ్ తరఫున రెండో ఇన్నింగ్స్ లో జోఫ్రా ఆర్చర్, బెన్ స్టోక్స్ తలా మూడు వికెట్లు పడగొట్టగా, బ్రైడాన్ కార్సేకు రెండు.. క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్‌కు తలా ఒక వికెట్ దక్కింది.

## రవీంద్ర జడేజా ఒంటరి పోరాటం.. పలు రికార్డులు తిరగరాశాడు..



లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్ట్‌లో టీం ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ( చేసిన ఒంటరి పోరాటం వృధా అయింది. బ్యాట్స్‌మెన్లు అందరు త్వరగా ఔటైన నేపథ్యంలో టెయిల్ ఎండర్స్‌తో కలిసి జట్టును గెలిపించడానికి తీవ్రంగా కృషి చేశాడు జడ్డు. కానీ, ఆఖర్లో దురదృష్టం కొద్ది సిరాజ్ వికెట్ పడటంతో విజయం ఇంగ్లండ్‌ను వరించింది. అయితే మ్యాచ్ ఓడిపోయినప్పటికీ.. జడేజా పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన జడేజా.. అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడు వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. తన కెరీర్‌లో 361 మ్యాచులు ఆడిన జడేజా 302 ఇన్నింగ్స్‌లో 7,018 పరుగులు చేశాడు. ఇందులో 39 అర్ధశతకాలు ఉన్నాయి. 83 టెస్టులు ఆడిన జడేజా 3,697 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 26 అర్ధశతకాలు ఉన్నాయి.ఇక ఇంగ్లండ్‌లో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ హాఫ్ సెంచరీలు చేసిన ఆటగాళ్ల లిస్ట్‌లో జడేజా మూడో స్థానంలో నిలిచాడు. ఈ లిస్ట్‌లో పంత్ ఐదు సార్లు, గంగూలీ నాలుగు హాఫ్ సెంచరీలు చేశారు. దీంతో పాటు లార్డ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ అర్ధశతకం (72,61) సాధించిన రెండో భారత క్రికెటర్‌గా జడ్డూ నిలిచాడు. గతంలో ఈ రికార్డు వినోద్ మాన్కడ్(1952లో 72, 184) పేరిట ఉండేది. అలాగే సాఇఔం దేశాల్లో టెస్టు మ్యాచ్‌లోని రెండు ఇన్నింగ్స్‌లో నెంబర్.6 లేదా అంతకంటే దిగువ స్థానాల్లో బ్యాటింగ్‌కు వచ్చి అర్ధశతకాలు చేసిన మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ, ఎంఎస్ ధోనీల సరసన జడ్డూ చేరిపోయాడు. ఆ తర్వాత ఆరు లేదా అంతకంటే దిగువ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి.. 29 హాఫ్ సెంచరీలు చేసిన జడేజా ఈ సందర్భంగా వివిఎస్ లక్ష్మణ్ (28) ను అధిగమించాడు. జడేజా కంటే ముందు కపిల్‌దేవ్(35), ధోనీ(38) ఉన్నారు.

## మూడో టెస్టులో ఓటమికి కారణాలేంటో చెప్పిన శుభ్‌మన్ గిల్.. పంత్ గాయం, బుమ్రాపై కీలక అప్‌డేట్ ఇచ్చిన కెప్టెన్..!

భారత్–ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో లార్డ్స్ టెస్టులో ఆతిథ్య జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో ఇంగ్లండ్ 1–2 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓటమికి కారణాలు తెలిపాడు. చివరి రోజు విజయంపై తనకు నమ్మకం ఉందని.. అయితే, విజయానికి పెద్ద భాగస్వామ్యం నెలకొల్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. ఈ సందర్భంగా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ గాయంపై అప్‌డేట్ ఇచ్చాడు. గిల్ జట్టు ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశాడు. ప్రదర్శన చూస్తే చాలా గర్వగా ఉందని చెప్పుకొచ్చాడు. ‘మ్యాచ్‌లో విజయం సాధిస్తామని చాలా నమ్మకంగా ఉన్నాం. ఎందుకంటే ఎందుకంటే కీలకమైన బ్యాట్స్‌మెన్ ఉన్నారు. టాప్ ఆర్డర్‌లో కొన్ని మంచి భాగస్వామ్యాలు అవసరం. కానీ, మేం అలా చేయలేకపోయాం. మా కంటే ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. లక్ష్యం పెద్దదేమీ కాదు. మ్యాచ్‌లో భాగస్వామ్యం కీలకం. రవీంద్ర జడేజా చాలా సీనియర్ ప్లేయర్. అతనికి ఎలాంటి సూచనలు ఇవ్వలేదు. అతను టెయిల్ ఎండ్ బ్యాట్స్‌మెన్ ఆడుతూనే ఉండాలని కోరుకున్నాడు’ అంటూ చెప్పుకొచ్చాడు.లార్డ్స్ టెస్టులో టీమిండియా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 82 పరుగులకు ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ, రవీంద్ర జడేజా 181 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 61 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఎనిమిదో వికెట్‌కు నితీశ్ రెడ్డి (13)తో కలిసి 91 బంతుల్లో 30 పరుగులు, జస్ప్రీత్ బుమ్రా (05)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 132 బంతుల్లో 35 పరుగులు, సిరాజ్‌తో కలిసి చివరి వికెట్‌కు 80 బంతుల్లో 23 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి టీమిండియాకు విజయంపై ఆశలు రేకెత్తించాడు. కానీ, ఓ వైపు ఒంటరి పోరాటం చేసినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు.వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ మాంచెస్టర్ టెస్టులో ఆడుతాడని గిల్ తెలిపాడు. స్కాన్‌లో పంత్ వేలికి ఎలాంటి పెద్ద గాయం కాలేదని తేలిందని.. నాలుగో టెస్ట్ వరకు ఫిట్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మూడో టెస్ట్ తొలి రోజు రెండవ సెషన్‌లో పంత్ ఎడమ చూపుడు వేలుకు గాయం కావడంతో మైదానం విడిచి వెళ్లాల్సి వచ్చింది. గిల్ మాట్లాడుతూ పంత్ స్కానింగ్ కోసం వెళ్లాడు. అతనికి పెద్దగా గాయం కాలేదు. కాబట్టి మాంచెస్టర్ మ్యాచ్ వరకు సిద్ధమవుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగో టెస్ట్‌కు జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉంటాడా? అని ప్రశ్నించగా.. సమాధానం ఇవ్వలేదు. త్వరలోనే ఈ విషయం గురించి తెలుసుకుంటారు’ అని గిల్ తెలిపాడు.



## క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి. స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు



ప్రయాగ్‌రాజ్: క్రికెటర్ యశ్ దయాల్‌కు ఊరట లభించింది. అతన్ని అరెస్టు చేయవద్దు అని అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. ఓ మహిళను లైంగికంగా వేధించినట్లు ఆ ఐపీఎల్ క్రికెటర్‌పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున యశ్ దయాల్ ఆడుతున్నాడు. తదుపరి విచారణ వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ విషయాన్ని అతని తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి పేర్కొన్నారు.జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ క్రికెటర్ దయాల్ పిటీషన్ దాఖలు చేశాడు. 27 ఏళ్ల క్రికెటర్‌పై జూలై ఆరో తేదీన పిటీషన్ నమోదు అయ్యింది. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 69 (మోసపూరితంగా, లైంగికంగా వేధించడం) కింద కేసు బుక్ చేశారు.పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ మహిళను శృంగారపరంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఇద్దరూ అయిదేళ్ల క్రితం కలుసుకున్నారు. కానీ దయాల్ ప్రతిసారి పెళ్లిని వాయిదా వేస్తూ వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రికెటర్ మరో అమ్మాయితో తిరుగుతున్నట్లు సదరు మహిళ ఫిర్యాదులో వెల్లడించింది. ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్‌కు జూన్ 21వ తేదీన ఆమె ఫిర్యాదు అందింది.

## లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్.. జూలై 20, 29 తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు




లాస్ ఏంజిల్స్: 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ మెగా ఈవెంట్‌కు చెందిన క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించారు. లాస్ ఏంజిల్స్‌కు 50 కిలోమీటర్ల దూరంలో పొమినా సిటీలో ఉన్న ఫెయిర్‌గ్రౌండ్స్ స్టేడియంలో తొలి మ్యాచ్ ఆడనున్నారు. 2028, జూలై 12వ తేదీన క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. జూలై 20, 29వ తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు ఉంటాయని ఒలింపిక్స్ కమిటీ తెలిపింది. టీ20 ఫార్మాట్‌లో ఒలింపిక్స్ క్రికెట్ నిర్వహించనున్న విషయం తెలిసిందే.మహిళలు, పురుషుల విభాగాల్లో మొత్తం ఆరు జట్లు క్రికెట్ మెడల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 180 మంది క్రికెటర్లు గేమ్స్‌కు రానున్నారు. 1900 సంవత్సరంలో జరిగిన ఒలింపిక్స్‌లో చివరిసారి క్రికెట్‌ను నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు స్థానం కల్పించలేదు. జూలై 14, 21 తేదీల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఉండవు. 1900లో జరిగిన క్రికెట్ టోర్నీలో కేవలం రెండు జట్లు మాత్రమే పోటీపడ్డాయి. మెడల్ కోసం బ్రిటన్, ఫ్రాన్స్ పోటీపడ్డాయి. లాస్ ఏంజిల్స్‌లో పాల్గొనే 12 జట్లలో.. ఒక్కొక్క జట్టుకు 15 మంది సభ్యులను ఎంపిక చేసే అవకాశం కల్పించారు.

## 9 పరుగులిచ్చి 6 వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్.. 27 పరుగులకే వెస్టిండీస్ ఆలౌట్

కింగ్‌స్టన్: వెస్టిండీస్‌తో జరిగిన మూడవ టెస్టులో ఆస్ట్రేలియా 176 రన్స్ తేడాతో గెలిచి సిరీస్‌ను 3–0 తేడాతో కైవసం చేసుకున్నది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ అత్యంత దారుణంగా విఫలమైంది. కేవలం 27 పరుగులకే ఆ జట్టు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ చెలరేగిపోయాడు. జమైకా పిచ్‌పై నిప్పులు చెరిగాడు. 9 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తీసుకున్నాడు. మరో ఆసీస్ పేసర్ బోలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో హ్యాట్రిక్ తీసుకున్నాడు. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలోనే వెస్టిండీస్ అత్యల్ప స్కోరుకు ఆలౌటైంది.టెస్టు క్రికెట్‌లో 1955 తర్వాత ఓ జట్టు అత్యల్ప స్కోరుకు నిష్క్రమించింది. గతంలో ఇంగ్లండ్ చేతిలో న్యూజిలాండ్ 26 పరుగులకే ఆలౌటైంది. 2004లో ఇంగ్లండ్ చేతిలో వెస్టిండీస్ 47 రన్స్‌కు ఆలౌటైంది. ఆ తర్వాత మళ్లీ సోమవారం జమైకాలో తక్కువ స్కోరుకు నిష్క్రమించింది. వందో టెస్టు ఆడుతున్న మిచెల్ స్టార్క్ తన స్పీడ్‌తో దుమ్మురేపాడు. 9 రన్స్ ఇచ్చి ఆరు వికెట్లు తీసుకున్నాడు. 15 బంతుల్లోనే అతను అయిదు వికెట్లు తీసుకున్నాడు. చాలా వేగంగా అయిదు వికెట్లను తీసేశాడు. టెస్టు క్రికెట్‌లో 400 వికెట్ల మార్క్‌ను కూడా అతను దాటేశాడు.సబినా పార్క్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కేవలం 14.3 ఓవర్లలోనే వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసింది. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. బార్బడోస్‌లో జరిగిన మ్యాచ్‌లో 159 రన్స్ తేడాతో, గ్రెనెడాలో జరిగిన మ్యాచ్‌లో 133 రన్స్ తేడాతో నెగ్గింది. దీంతో ఫ్రాంక్ వోరెల్ ట్రోఫీని స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో స్టార్క్ హ్యాట్రిక్ మిస్సైనా.. అతని స్థానంలో బోలాండ్ ఆ ఫీట్ అందుకున్నాడు. టెస్టుల్లో హ్యాట్రిక్ తీసిన పదో ఆస్ట్రేలియా బౌలర్‌గా నిలిచాడతను.జూలై 21వ తేదీ నుంచి జరిగే అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రెండు జట్లు మళ్లీ తలపడనున్నాయి.



# యాలకులు, మిశ్రి కలిపి తింటే ఈ రోగాలు పరార్..!

నోటి దుర్వాసనను పోగొట్టడానికి యాలకులు, మిశ్రి మంచిది. శరీర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. యాలకులు, మిశ్రి తీసుకోవడం వల్ల నోటి అల్సర్ సమస్య నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మీ మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. యాలకులు, మిశ్రి కలిపి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఎందుకంటే ఈ రెండు ఆహార పదార్థాల్లోని పోషకాలు ఎన్నో రకాల వ్యాధులను నయం చేస్తాయి. మిశ్రిని ఆరోగ్య



పరంగా చక్కెరకు పూర్తిగా భిన్నమైనదిగా పరిగణిస్తారు. చక్కెర రోజువారీ ఉపయోగం మానవ ఆరోగ్యానికి విషంగా పరిగణించబడుతుంది. కానీ, మిశ్రి చాలా ప్రయోజనాలను కలిగి ఉంది. యాలకులు, మిశ్రి శరీరానికి బలాన్ని ఇస్తాయి. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల నోటిపూత సమస్య తగ్గుతుంది. యాలకులు, మిశ్రిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ రెండింటి కలయిక శరీరానికి బలాన్ని ఇవ్వడమే కాకుండా, దీని వినియోగం నోటి దుర్వాసనను తొలగించడంలో సహాయపడుతుంది. నోటి పుండ్ల సమస్య నుండి బయటపడటానికి సహాయపడుతుంది. యాలకులు, మిశ్రిలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీర బరువును అదుపులో ఉంచుతాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. యాలకులు, మిశ్రి కలిపి తినడం వల్ల జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఏలకులు, మిశ్రి తీసుకోవడం వల్ల ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటారు. దీంతో శరీర బరువు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరం బలహీనంగా ఉంటే యాలకులు, మిశ్రి రోజూ తీసుకోవాలి. ఈ మిశ్రమంలోని పోషకాలు శరీర శక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోగనిరోధక శక్తి బలపడుతుంది. దీని ద్వారా మీరు అనేక రకాల అంటు వ్యాధుల నుండి బయటపడవచ్చు. నోటి దుర్వాసనను పోగొట్టడానికి యాలకులు, మిశ్రి మంచిది. శరీర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. యాలకులు, మిశ్రి తీసుకోవడం వల్ల నోటి అల్సర్ సమస్య నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మీ మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

# రోజు పుదీనా తినండి.. ఈ రోగాలకు చెక్ పెట్టండి..

మన భారతీయులు తమ వంటకాల్లో కరివేకాకు,పుదీనా, కొత్తి మీరలు లేకుండ దాదాపు వంటలు ఉండవు.. అన్ని వంటకాల్లో ఈ మూడు ఉండాల్సిందే. అయితే పుదీనాకు ప్రత్యక ఔషధ గుణాలు కొన్ని రోగాలను మన దగ్గరకు రాకుండ చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. ప్రతి రోజు పుదీనా తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి అవేంటో ఇప్పుడు చూద్దాం.. దీనిలో విటమిన్ ఏ, సీ, బీ6 ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, మాంగనీసు, ఫోలేట్ వంటి పుష్కలంగా ఉంటాయి. మన భారతీయులు తమ వంటకాల్లో కరివేకాకు,పుదీనా, కొత్తి మీరలు లేకుండ దాదాపు వంటలు ఉండవు.. అన్ని వంటకాల్లో ఈ మూడు ఉండాల్సిందే. అయితే పుదీనాకు ప్రత్యక ఔషధ గుణాలు కొన్ని రోగాలను మన దగ్గరకు రాకుండ చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. మన భారతీయులు తమ వంటకాల్లో కరివేకాకు,పుదీనా, కొత్తి మీరలు లేకుండ దాదాపు వంటలు ఉండవు.. అన్ని వంటకాల్లో ఈ మూడు ఉండాల్సిందే. అయితే పుదీనాకు ప్రత్యక ఔషధ గుణాలు కొన్ని రోగాలను మన దగ్గరకు రాకుండ చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. ప్రతి రోజు పుదీనా తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి అవేంటో ఇప్పుడు చూద్దాం.. దీనిలో విటమిన్ ఏ, సీ, బీ6 ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, మాంగనీసు, ఫోలేట్ వంటి పుష్కలంగా ఉంటాయి. ప్రతి రోజు పుదీనా తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి అవేంటో ఇప్పుడు చూద్దాం.. దీనిలో విటమిన్ ఏ, సీ, బీ6 ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, మాంగనీసు, ఫోలేట్ వంటి పుష్కలంగా ఉంటాయి. పుదీనా ఆకులు ప్రతిరోజు నమిలితే నోరు ఆరోగ్యకరంగా ఉంటుంది. అంతేకాదు చిగుళ్లు, దంతాల ఆరోగ్యం బాగుంటుంది. అంతేకాకుండా నోటినుండి దుర్వాసన రానివ్వకుండా చేస్తుంది. పుదీనా ఆకులు ప్రతిరోజు నమిలితే నోరు ఆరోగ్యకరంగా ఉంటుంది. అంతేకాదు చిగుళ్లు, దంతాల ఆరోగ్యం బాగుంటుంది. అంతేకాకుండా నోటినుండి దుర్వాసన రానివ్వకుండా చేస్తుంది. పుదీనాలో ఉన్న ఔషధ గుణాలు మన శరీరం యొక్క జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా కడుపులో ఉబ్బరం, గ్యాస్ మరియు అనేక సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. పుదీనాలో ఉన్న ఔషధ గుణాలు మన శరీరం యొక్క జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా కడుపులో ఉబ్బరం,



గ్యాస్ మరియు అనేక సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. అంతే కాకుండా పుదీనాలో యాంటీ ఇన్ఫ్లేమటరీ గుణాలు ఉంటాయి. ఇవి అలెర్జీ,అస్తామా వంటి శ్వాస సంబంధ సమస్యల నుంచి బయటపడతారు. దీనిలోని యాంటీ యాక్సిడెంట్స్ చర్మాన్ని రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. అంతే కాకుండా పుదీనాలో యాంటీ ఇన్ఫ్లేమటరీ గుణాలు ఉంటాయి. ఇవి అలెర్జీ,అస్తామా వంటి శ్వాస సంబంధ సమస్యల నుంచి బయటపడతారు. దీనిలోని యాంటీ యాక్సిడెంట్స్ చర్మాన్ని రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తుంది





## ఏసీ నుంచి ఇలాంటి సంకేతాలు వస్తున్నాయా? గ్యాస్ లీకవుతున్నట్లే..తస్మాత్ జాగ్రత్త!



ఏసీ గ్యాస్ లీక్ అయ్యే సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం. ముందస్తుగా గుర్తించకపోతే ప్రమాదం ఉండే అవకాశం ఉంది. తద్వారా సకాలంలో మరమ్మతులు చేయడం, నష్టాన్ని నివారించవచ్చు. ఎయిర్ కండీషనర్ లీక్ అయ్యే ముందు కొన్ని సంకేతాల గురించి తెలుసుకోవాలి. ఇది తెలుసుకున్న తర్వాత మీ ఏసీలోని గ్యాస్ బయటకు వెళ్లిందని మీకు స్పష్టంగా తెలుస్తుంది.

ఏసీ గ్యాస్ లీక్ అయ్యే సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం. ముందస్తుగా గుర్తించకపోతే ప్రమాదం ఉండే అవకాశం ఉంది. తద్వారా సకాలంలో మరమ్మతులు చేయడం, నష్టాన్ని నివారించవచ్చు. ఎయిర్ కండీషనర్ లీక్ అయ్యే ముందు కొన్ని సంకేతాల గురించి తెలుసుకోవాలి. ఇది తెలుసుకున్న తర్వాత మీ ఏసీలోని గ్యాస్ బయటకు వెళ్లిందని మీకు స్పష్టంగా తెలుస్తుంది. అలాగే మీరు అప్రమత్తమై ఎయిర్ కండీషనర్ నుండి గ్యాస్ లీకేజీని అరికట్టవచ్చు. ఎయిర్ కండీషనర్ నుండి గ్యాస్ బయటకు వచ్చే ముందు ఇలా సంకేతాలు వస్తాయి. శీతలీకరణ లేకపోవడం: మీ ఏసీ మునుపటిలా చల్లదనాన్ని అందించకపోతే, అది గ్యాస్ లీక్ అవుతున్నట్లు సంకేతం కావచ్చు. గ్యాస్ పరిమాణం తగ్గినప్పుడు శీతలీకరణ సామర్థ్యం కూడా తగ్గుతుంది. కొన్ని రోజుల తర్వాత ఎయిర్ కండీషనర్ అస్సలు కూలింగ్ ఇవ్వదు. ఏసీ ఆన్ చేయగానే వింత శబ్దం: మీ ఎయిర్ కండీషనర్ కాయిల్ లీక్ అవుతుంటే మీ ఎయిర్ కండీషనర్ స్టార్ట్ అయినప్పుడు వింత శబ్దం వస్తుంటుంది. ఎయిర్ కండీషనర్ నుండి వచ్చే ఈ రకమైన శబ్దం మీ ఎయిర్ కండీషనర్ కంప్రెసర్ పాడైపోతుందని లేదా ఏసీ నుండి గ్యాస్ లీక్ అవుతుందని అర్థం చేసుకోవాలి. ఏసీ యూనిట్ దగ్గర దుర్వాసన: ఏసీ యూనిట్ దగ్గర ఏదైనా దుర్వాసన వస్తుంటే అది గ్యాస్ లీక్ అవుతున్నట్లు సంకేతం కావచ్చు. శీతలకరణి వాయువు వాసన చాలా ఘాటుగా ఉంటుంది. దీని ద్వారా సులభంగా గుర్తించవచ్చు. దీనితో పాటు కంప్రెసర్ స్టార్ట్ అయిన శబ్దం మీకు వినబడకపోయినా ఎయిర్ కండీషనర్ గ్యాస్ లీక్ అయిందని అర్థం చేసుకోవాలి. మీరు ఇలాంటి సంకేతాలలో ఏవైనా గుర్తించినట్లయితే అప్రమత్తం కావడం అవసరం. వెంటనే టెక్నిషియన్‌ను పిలిచింపి మరమ్మతులు చేయించడం చాలా ముఖ్యం. సమయానుకూలంగా సర్వీసింగ్ చేయించడం వల్ల ఏసీ కూలింగ్ రావడమే కాకుండా కరెంట్ కూడా అదా అవుతుంది. అలాగే ఏసీ ఎక్కువ కాలం పాటు సర్వీసు ఇచ్చే అవకాశం ఉంది.

# జీతంతో జీవితం మారుతుందా..?




ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు సగటు ఉద్యోగికి ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పోలిస్తే జీతం పెరుగేదల అనేది చాలా తక్కువుగా ఉంటుంది. దీన్ని వల్ల ప్రతి ఉద్యోగి కుటుంబం గడవక ఇబ్బందులు పడుతూ ఉంటారు. భారతీయ కార్మికులు పెరుగుతున్న జీవన వ్యయాలను ఎదుర్కోవడంతో పాటు నలుగురి గౌరవం కోసం అధిక జీతాలతోనే సాధ్యం అని నమ్ముతున్నారు. మెజారిటీ ఉద్యోగులకు సంపాదన లేమి అనేది ఒక క్లిష్టమైన సమస్యగా మిగిలిపోయిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు సగటు ఉద్యోగికి ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పోలిస్తే జీతం పెరుగేదల అనేది చాలా తక్కువుగా ఉంటుంది. దీన్ని వల్ల ప్రతి ఉద్యోగి కుటుంబం గడవక ఇబ్బందులు పడుతూ ఉంటారు. భారతీయ కార్మికులు పెరుగుతున్న జీవన వ్యయాలను ఎదుర్కోవడంతో పాటు నలుగురి గౌరవం కోసం అధిక జీతాలతోనే సాధ్యం అని నమ్ముతున్నారు. మెజారిటీ ఉద్యోగులకు సంపాదన లేమి అనేది ఒక క్లిష్టమైన సమస్యగా మిగిలిపోయిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల ఓ నివేదిక ప్రకారం భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఫ్లెక్సిబిలిటీ ఒక ముఖ్యమైన సమస్యగా మారింది. వ్యాపార అవసరాలతో పాటు ఉద్యోగి ప్రాధాన్యతలు రెండింటికి అనుగుణంగా హైబ్రిడ్ వర్క్ మోడల్‌లు, విధానాలను అమలు చేయడంలో యజమానులు సవాళ్లను ఎదుర్కొంటున్నారని నిపుణులు వివరిస్తున్నారు. ఇటీవల ఓ కంపనీ 37 దేశాల్లోని 50,000 మంది నైపుణ్యం కలిగిన వైట్ కాలర్ నిపుణుల నుంచి అభిప్రాయాన్ని సేకరించింది. ఇందులో భారతదేశం నుంచి 3,000 మందికి పైగా పాల్గొన్నారు. 2024లో 94 శాతం మంది భారతీయ ఉద్యోగులు కొత్త ఉద్యోగాలను అన్వేషించడానికి సిద్ధంగా ఉన్నారని తేలింది. అందువల్ల యజమానులు పోటీ వేతనాలకు మించి వెళ్లాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. అత్యుత్తమ ప్రతిభను విజయవంతంగా ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి సానుకూల ఆఫీస్ కల్చర్‌ను పెంపొందించడంతో పాటు వారి నైపుణ్యత, వైవిధ్యం, ఈక్విటీ వంటి విస్తృత అంశాలపై కూడా దృష్టి పెట్టాలని సూచించింది. ముఖ్యంగా రిక్రూట్‌మెంట్ వ్యూహం కేవలం పోటీ వేతనాలను అందించడం కంటే ఎక్కువ అవసరని నిపుణులు వివరిస్తున్నారు. ఇది బలమైన కంపెనీ సంస్కృతిని పెంపొందించడంతో పాటు మరియు అగ్రశ్రేణి ప్రతిభను సమర్థవంతంగా ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు. కార్యాలయ వివక్షను నివేదించడంలో భారతదేశం ఏపీఏషీ ముందుంది. 47 శాతం మంది ఉద్యోగులు కార్యాలయ వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటే ఏపీఏసీ కంటే సగటు 31 శాతం ఎక్కువగా ఉంది. అయినప్పటికీ 45 శాతం మంది ఉద్యోగులు ఇప్పటికీ ఇలాంటి సంఘటనలను అధికారికంగా నివేదించడంలో అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 28 శాతం సంస్థలు ఇలాంటి నిలుపుదల సవాళ్లను నివేదించాయి. ఇది భారతీయ కంపెనీలపై అధిక ఒత్తిడిని సూచిస్తుంది. అన్ని వయస్సుల మధ్య ఉన్నత స్థాయి ఉద్యోగ సంతృప్తిని కొనసాగించడానికి సంస్థలు విభిన్న ప్రాధాన్యతలను అర్థం చేసుకుని పరిష్కరించాలని వెల్లడిస్తున్నాయి. వివిధ రంగాలలో 26 శాతం మంది భారతీయ యజమానులు రిక్రూట్‌మెంట్ సవాళ్లను నివేదించగా 25 శాతం మంది నిలుపుదలలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భారతీయ ఆరోగ్య సంరక్షణ రంగంలోని 31 శాతం సంస్థలు రిక్రూట్‌మెంట్ సవాళ్లను ఎదుర్కొంటున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## అల్లం మాదిరి శరీరంలో ఎక్కడ పడితే అక్కడ కొవ్వు పెరుగుతుందా..?



ఉరుకులు, పరుగులు జీవితం.. పేలవమైన జీవనశైలి.. అనారోగ్యకరమైన ఆహారం మన శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతాయి.. ముఖ్యంగా ఇది ఊబకాయానికి దారి తీస్తుంది.. ప్రస్తుత కాలంలో చాలామంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. అయితే.. శరీర ఆకృతి ఆకస్మికంగా క్షీణించడం లేదా పెరగడం అనేది మీ జీవనశైలికి సంబంధించిన తప్పుల ఫలితం.. ఉరుకులు, పరుగులు జీవితం.. పేలవమైన జీవనశైలి.. అనారోగ్యకరమైన ఆహారం మన శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతాయి.. ముఖ్యంగా ఇది ఊబకాయానికి దారి తీస్తుంది.. ప్రస్తుత కాలంలో చాలామంది అధికబరువు సమస్యతో బాధపడుతున్నారు. అయితే.. శరీర ఆకృతి ఆకస్మికంగా క్షీణించడం లేదా పెరగడం అనేది మీ జీవనశైలికి సంబంధించిన తప్పుల ఫలితం.. అటువంటి పరిస్థితిలో బరువు పెరిగే క్రమంలో తగ్గడానికి చాలాసార్లు ప్రయత్నిస్తాము.. కానీ ఆశించిన ఫలితాలను పొందలేము. మనకు తెలియకుండానే కొన్ని తప్పులు చేయడం వల్ల బరువు అమాంతం పెరగుతుంది.. ఎక్కడపడితే అక్కడ కొవ్వు పేరుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో మన తప్పులను తెలుసుకుని వాటిని సరిదిద్దడం ద్వారా బరువు తగ్గే ప్రక్రియను వేగవంతం చేయవచ్చు..వ్యాధులు, జీవనశైలి అలవాట్లు కూడా ఊబకాయానికి కారణమవుతాయి. అటువంటి పరిస్థితిలో మీరు ప్రతిరోజూ ఈ 5 తప్పులను పునరావృతం చేస్తుంటే, త్వరలో మీ శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోయే అవకాశం ఉంటుంది.. .అతిగా తినడం.. అది ఆరోగ్యకరమైన విషయమే అయినా..ఆరోగ్యకరమైన వాటిని తినడం వల్ల బరువు పెరగదనేది సాధారణ అపోహ. వాస్తవానికి, జంక్ ఫుడ్ కంటే ఆరోగ్యకరమైన ఆహారం మంచిది.. కానీ అధిక కేలరీల కంటెంట్ ఉన్న ఆహారం ఏదైనా బరువు పెరగడానికి దారితీస్తుంది. అందువల్ల, సమతుల్య పరిమాణంలో మాత్రమే తినాలి. ఆహారంపై మాత్రమే దృష్టి పెడితే సరిపోదు..బరువు తగ్గాలంటే కేవలం ఆహారంపై దృష్టి పెడితే సరిపోదు. వ్యాయామం కూడా అంతే ముఖ్యం. వ్యాయామం చేయడం వల్ల కేలరీలు చాలా సేపు భోజనం మానేయడం..క్యాలరీలను తగ్గించుకోవడానికి చాలా మంది ఆకలిగా ఉన్నా తినడం మానేస్తారు. ఈ పద్ధతి వల్ల భవిష్యత్తులో ఎదురుదెబ్బతగలవచ్చుచాలాసేపు నియంత్రణలో ఉన్న ఆకలిని తీర్చడానికి, ఎక్కువ తింటారు.. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. అందువల్ల, రోజంతా ఆరోగ్యకరమైన మంచిది. పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోకపోవడం..చాలా సార్లు ప్రజలు బరువు తగ్గడానికి సమతుల్య ఆహారం తీసుకోరు. కేలరీలను తక్కువగా ఉంచడంపై దృష్టి పెడతారు.. కానీ శరీరం సరిగ్గా పనిచేయడా నికివివిధపోషకాలుఅవసరం. అటువంటి పరిస్థితిలో, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాల కొరత కారణంగా జీవక్రియ మందగిస్తుంది. దీని కారణంగా శరీరంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. ఫలితంగా బరువు తగ్గడం కష్టం అవుతుంది.



# సినిమా



## అనుష్కను ఫాలో అవుతున్న అసోం బ్యూటీ?



మన టైమ్ వచ్చేవరకు ఎందులోనూ రాణించలేమని పెద్దలు ఊరికే అనరు. ఫిల్మ్ ఇండస్ట్రీలోని నటీనటులు కూడా అందుకు అతీతులు కాదు. ఇండస్ట్రీలో ఒక్క సక్సెస్ చాలు కెరీర్ ను మార్చేయడానికి. అలా ఒకే సక్సెస్ తో ఓవర్ నైట్ స్టార్లు అయిన వాళ్లెంతో మంది ఉండగా అందులో అసోం బ్యూటీ కయాదు లోహర్ కూడా ఒకరు. కయాదు తెలుగు ప్రేక్షకులకు అల్లూరి సినిమాతోనే పరిచయమయ్యారు. కానీ ఆ సినిమా ఫ్లాపవడంతో ఎవరూ ఆమెను పట్టించుకోలేదు. దీంతో కోలీవుడ్ లో సినిమాలు చేస్తున్న కయాదుకు ప్రదీప్ రంగనాథన్ తో చేసిన డ్రాగన్ సినిమా సక్సెస్ మంచి ఊరటనిచ్చింది. ఆ సినిమాలో అమ్మడిని చూసి అంతా ఫ్లాటైపోయారు. డ్రాగన్ సక్సెస్ తో అమ్మడుకి మళ్లీ టాలీవుడ్ నుంచి ఆఫర్లు వెల్లాయి. ఆల్రెడీ విశ్వక్సేన్ ఫంకీ సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పుడు కయాదుకు మరో బంపరాఫర్ వచ్చింది. అదే నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ సినిమా. వీరిద్దరి కాంబినేషన్ లో దసరా అనే సినిమా వచ్చి అది బ్లాక్ బస్టర్ గా నిలవడంతో ది ప్యారడైజ్ పై ముందు నుంచి అందరికీ భారీ అంచనాలున్నాయి. దానికి తోడు ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచేసింది. ఈ సినిమాలో నానికి జోడీగా కయాదు లోహారు ఎంపికైందని తెలుస్తోంది. అంతే కాదు, ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ పై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ది ప్యారడైజ్ లో హీరోయిన్ సెక్స్ వర్కర్ గా కనిపించనుందని తెలుస్తోంది. మామూలుగా ఎవరైనా అయితే వేశ్య పాత్ర అనగానే కాస్త ఆలోచిస్తారు కానీ కయాదు మాత్రం అవేమీ ఆలోచించకుండా ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. వేశ్య పాత్ర అంటే మామూలుగానే గ్లామర్ షో చేయాల్సి ఉంటుంది దాంతో పాటూ బోల్డ్ సీన్స్ కూడా చేయాలి. అయినప్పటికీ కయాదు ఏ మాత్రం లెక్క చేయకుండా ది ప్యారడైజ్ ను ఓకే చేసిందంటే ఆ కథ అమ్మడిని ఎంతగా ఎగ్జైట్ చేసిందో అర్థమవుతుంది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ పాత్రపై మేకర్స్ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటనా వచ్చింది లేదు. ఒకవేళ హీరోయిన్ పాత్రపై వస్తున్న వార్తలు నిజమే అయి, కయాదు ఆ పాత్రలో ఆకట్టుకుంటే మాత్రం ఆమె కెరీర్ నెక్ట్స్ లెవెల్ కు వెళ్లడం ఖాయం. గతంలో వేదం సినిమాలో అనుష్క కూడా వేశ్య పాత్రలో కనిపించి ఆడియన్స్ ను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు కయాదు కూడా ఆమె దారిలోనే వెళ్లి అనుష్కలానే సక్సెస్ అవుతారేమో చూడాలి.

## రిలీజ్ కు ముందే రికార్డులు సృష్టిస్తున్న పెద్ది



కొన్ని సినిమాలు రిలీజయ్యాక అందులో ఉన్న కంటెంట్ తో వార్తల్లో నిలిస్తే, మరికొన్ని సినిమాలు అందులో ఎలాంటి కంటెంట్ లేకపోవడంతో వార్తల్లో నిలుస్తాయి. ఇంకొన్ని సినిమాలైతే రిలీజ్ కు ముందే వివిధ అంశాలతో వార్తల్లో నిలవడమే కాకుండా రికార్డులు కూడా సృష్టిస్తాయి. ఇప్పుడు అలా ఓ తెలుగు సినిమా రికార్డు సృష్టించింది. అదే పెద్ది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా పెద్ది. 1980 నేపథ్యంలో విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ తోనే మంచి అంచనాలను కలిగించింది. పెద్ది కోసం బుచ్చిబాబు విజన్ చాలా గొప్పగా ఉందని అతనితో పరిచయమున్న ప్రతీ ఒక్కరూ చెప్తున్నారు. భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. పెద్ది సినిమాను బుచ్చిబాబు విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్న కారణంతో సినిమా మొత్తాన్ని విజయనగరంలోనే షూట్ చేయాల్సి ఉంది. అందుకోసం మేకర్స్ హైదరాబాద్ కు దగ్గర్లోనే విజయనగరంను సెట్ వేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ సెట్ కేవలం ఇల్లు మాత్రమే కాదు, విజయనగరం రోడ్లు, రైల్వే స్టేషన్, ఆఖరికి అలనాటి స్పోర్ట్స్ స్టేడియంను కూడా సెట్స్ వేస్తున్నారట. ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా ఈ సెట్ కు నేతృత్వం వహిస్తున్నారట. ఇవన్నీ వింటుంటే పెద్ది బడ్జెట్ చాలా భారీగానే అయ్యేట్టుంది. మొదట్లో రూ.250 కోట్లతో మొదలైన ఈ సినిమా ఇప్పటికే రూ.300 కోట్లు దాటిందని సమాచారం. సెట్స్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయ్యే నాటికి ఇంకా పెరిగే ఛాన్సుంది. అయితే ఇంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న పెద్దికి బిజినెస్ కూడా అదే రేంజ్ లో జరిగే అవకాశముంది. అందులో భాగంగానే ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ పెద్ది డిజిటల్ రైట్స్ ను రూ.105 కోట్ల భారీ మొత్తానికి సొంతం చేసుకుందని సమాచారం. ఒక తెలుగు సినిమాకు వచ్చిన ఓటీటీ డీల్స్ లో ఇప్పటివరకు ఇదే ఎక్కువ. పెద్ది రేంజ్ ను ఈ అంశాలే విపరీతంగా పెంచుతున్నాయంటే దానికి తోడు సినిమాకు పని చేస్తున్న కాస్ట్ అండ్ క్రూ కూడా పెద్దిపై అంచనాలను పెంచేస్తున్నాయి. పెద్దిలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే.

## మళ్లీ మాస్‌లోకి జానీ మాస్టర్..



ఇటీవల జానీ మాస్టర్ తన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పలు ఆరోపణలతో చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఆ కేసులో కొన్నాళ్ల పాటు విచారణ జరిగిన తర్వాత బెయిల్‌పై బయటకి వచ్చిన జానీ మాస్టర్‌కి మరోసారి సినిమాల్లో అవకాశాలివ్వరేమోనని అందరూ అనుకున్నారు. అయితే, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. జానీ మాస్టర్ మళ్లీ బిజీ అవుతూ బౌన్స్ బ్యాక్ అయ్యేలా కనిపిస్తున్నారు. జైలు నుంచి వచ్చిన కొద్దికాలానికే జానీ మాస్టర్ కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్‌తో మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఆ మధ్య ఆయన బెంగుళూరులో ఓ కన్నడ సినిమా సెట్స్‌లోకి వెళ్లినప్పుడు ఘనంగా వెల్కమ్ ఇవ్వడంతో ఎమోషనల్ అయ్యారు. ఇప్పుడు మరోసారి తెలుగులో తన మార్క్ డాన్స్ కంపోజిషన్‌తో జానీ మాస్టర్ హంగామా చేయడానికి సిద్ధమవుతున్నారు. మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల జంటగా వస్తున్న 'మాస్ జాతర' సినిమాలో ఓ మాస్ సాంగ్‌కు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఈ పాట షూటింగ్ పూర్తయిన తర్వాత జానీ మాస్టర్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు షేర్ చేస్తూ శ్రీలీలకు ప్రత్యేకంగా థ్యాంక్స్ చెప్పారు. "మీ ఎనర్జీ, ఎక్స్‌ప్రెషన్స్‌తో పాట హైలైట్ అవుతుంది. ఈ పాటను థియేటర్లో ఆడియన్స్ ఎంజాయ్ చేయడాన్ని ఎదురుచూస్తున్నా" అంటూ పొగడ్తలతో పాటు తాను ఎంత ఆనందంగా ఉన్నాడో తెలిపారు. అలానే శ్రీలీల కూడా సెంటిమెంట్‌గా స్పందించి జానీ మాస్టర్‌కి థ్యాంక్స్ చెబుతూ ప్రత్యేకంగా ఫ్లవర్ బొకే పంపించారు. "థాంక్యూ మాస్టర్" అని ఉన్న బెలూన్‌తోపాటు అందమైన పూలతో డెకొరేట్ చేసిన ఆ గిఫ్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. జానీ మాస్టర్ దీనిని కూడా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఓ గుర్తుగా నిలుపుకున్నారు. ఈ పాటలోని స్టిల్స్ చూస్తే.. రవితేజ, శ్రీలీల కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించను స్పష్టమవుతోంది. మాస్ వాతావరణంలో, రంగురంగుల సెటప్‌లో జరిపిన ఈ సాంగ్ నంబర్ పక్కా మాస్ ఆడియన్స్‌ని టార్గెట్ చేస్తూ రూపొందినట్టు కనిపిస్తోంది. 'ధమాకా' తర్వాత మంరోసారి జానీ మాస్టర్ స్టెప్స్‌తో అందరినీ అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఇక జానీ మాస్టర్ ఈ సాంగ్ తో ఎలాంటి గుర్తింపుని అందుకుంటాడో చూడాలి.



## రాజాసాబ్ ఎంట్రీ కోసం అదిరిపోయే ప్లాన్!



ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమాపై మొదట్లో అంతగా అంచనాలు లేకపోయినా, ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇటీవల వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్‌లు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రభాస్ నయా లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మాస్, కామెడీ, హారర్ కలయికలో దర్శకుడు మారుతి తీస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పై ఇప్పుడు భారీ బజ్ ఏర్పడింది. ఇప్పటికే ప్రభాస్ కెరీర్‌లో వరుసగా భారీ పాన్ ఇండియా సినిమాలు ఉండగా, వీటన్నిటికీ భిన్నంగా 'ది రాజాసాబ్' డిఫరెంట్ హారర్ సినిమా కావడం విశేషం. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా కనిపించనున్నారు. థమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్‌పై ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశం సినిమాకు ముఖ్యమైన భాగమని సమాచారం. త్వరలోనే ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్ కోసం ప్రత్యేకంగా ఒక పాటను కూడా షూట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటకు థమన్ ఓ అదిరిపోయే ట్యూన్ ఇచ్చాడట. అయితే, ఈ ఇంట్రడక్షన్ పాటలో ఓ హీరోయిన్ కూడా కనిపించనుందని టాక్. అంతా ఊహిస్తున్నట్లుగా కరీనా కపూర్, అలియా భట్‌లు మాత్రం ఈ పాటలో లేరట. మరి ఆ హీరోయిన్ ఎవరు? అనేది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంచారు. ఈ సీక్రెట్ బయటపడ్డాక సినిమాపై మరింత హైప్ ఏర్పడే అవకాశం ఉంది. దర్శకుడు మారుతి ప్రస్తుతం పూర్తిగా సినిమా మీదే ఫోకస్ పెట్టి, త్వరగా షూటింగ్ పూర్తి చేసి డిసెంబర్ 5న రిలీజ్ చేయాలని చూస్తున్నాడు. ఆల్రెడీ వాయిదాలు వచ్చిన నేపథ్యంలో ఈసారి జాప్యం లేకుండా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. విజువల్స్, కామెడీ, సాంగ్స్‌తో కలిపి ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, 'ది రాజాసాబ్' మొదటి సమయంలో అంచనాలు తక్కువగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీగా మారిపోయింది. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్, కొత్త పాట వివరాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**